ప్రజాశక్తి

మంగళవారం 2 డిసెంబరు 2025 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

ఆరోగ్యకర సమాజంతోనే వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధ్యం

మంత్రి సత్యకుమార్ యాదవ్

ప్రజాశక్తి - విజయవాడ : ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో రాష్ట్రాన్ని 2030 నాటికి ఎయిడ్స్ రహితంగా తీర్చిదిద్దేందుకు కషి చేస్తున్నామన్నామని వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తుమ్మలపల్లి కళా క్షేత్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి నియంత్రణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తున్న కార్యక్రమాల వల్ల గతంలో ఉన్న 2.34 శాతం పాజిటివిటీ రేటు పది (మిగతా 2లో)

పోస్టాఫీసులో గోల్‌మాల్

● రూ.50 లక్షల మేర ఆర్‌డి డిపాజిట్లు గల్లంతు ● ఉంగుటూరు పోస్టుమాన్ వ్యక్తిగత ఖాతాలో జమ

ప్రజాశక్తి- ఉంగుటూరు : మండల కేంద్రం ఉంగుటూరులోని పోస్టాఫీస్‌లో అవకతవకలు చోటుచేసుకున్నాయి. పోస్టాఫీసు సిబ్బంది ప్రజల నుండి లక్షల రూపాయలను రికరింగ్ డిపాజిట్ (ఆర్‌డి) పేరుతో వసూలు చేసి జమ చేయకుండా దుర్వినియోగం చేశారు. స్థానిక పోస్టాఫీస్లో గత పది సంవత్సరాలుగా పోస్టుమ్యాన్‌గా పనిచేస్తున్న శేఖర్ అనే ఉద్యోగి నమ్మకంగా ఉంటూ ఈ అవినీతికి పాల్పడ్డాడు. బాధితులంతా గ్రామంలో వ్యవసాయ కార్మికులు, చిరు వ్యాపారులే. తమ కష్టార్జితతో వచ్చిన ఆదాయంలో నుంచి ప్రతి నెల 500 రూపాయల నుండి 2,000 రూపాయల వరకు పొదుపు చేశారు. భవిష్యత్తు భద్రత కోసం పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ సురక్షితమనే నమ్మకంతో వారు శేఖర్‌ను సంప్రదించేవారు. శేఖర్ ఈ బాధితుల నుండి నగదు స్వీకరించి, వారి ఆర్‌డి పుస్తకాలపై అధికారిక పోస్టాఫీస్ స్టాంప్ ముద్రించి ఇచ్చేవాడు. ఇది వాస్తవికంగా కనిపించినందున, తమ డబ్బు పోస్టాఫీస్ ఖాతాలో సురక్షితంగా జమయిందని బాధితులు నమ్మారు. అయితే, ఈ డబ్బు అధికారిక ఖజానాకు చేరకుండా, శేఖర్ వ్యక్తిగత వినియోగానికి తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గుడివాడ డివిజన్ పరిధిలోని విజిలెన్స్ అధికారులు అధికారి విజయ్ ఆధ్వర్యంలో గత ఐదు రోజులుగా ఉంగుటూరు పోస్టాఫీస్ రికార్డులను పరిశీలిస్తున్నారు. ఈ ప్రాథమిక తనిఖీల్లోనే సుమారు 50 లక్షల రూపాయలకు పైగా అవినీతి జరిగినట్లు చెబుతున్నారు. ఈ మొత్తం ఇంకా పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. పోస్ట్‌మన్ ఇంతగా అవినీతి జరుపుతున్నా గత రెండు సంవత్సరాలుగా ఈ పోస్ట్ ఆఫీస్ మాస్టర్‌గా పనిచేస్తున్న మహేంద్ర ఈ అవినీతిని గమనించలేకపోయారా ఈ అవినీతి లో మహేంద్రకు కూడా బాగస్వామ్యం ఉందా అనే అనుమానాలు బాధితులు వ్యక్తం చేస్తున్నారు. ఈ అవినీతి తెలిసిన బాధితులు సోమవారం పెద్ద సంఖ్యలో ఉంగుటూరు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయాలని ప్రయత్నించారు. అయితే, ఆ సమయంలో పోస్టాఫీస్ సిబ్బంది పోలీస్ స్టేషన్‌కు వెళ్లి బాధితులను సముదాయించారు. "పోలీసులకు ఫిర్యాదు చేస్తే పోస్టాఫీస్ విషయం అల్లరి అవుతుంది, మీ డబ్బు తిరిగి రావడం కష్టమవుతుంది. మీరు ఫిర్యాదు చేయకండి, మేము మీ డబ్బు మొత్తం తిరిగి ఇస్తాము" అని నమ్మించి వెనక్కి పంపించారని బాధితులు అంటున్నారు. ఈ విషయంలో విజిలెన్స్ అధికారులు వివరణ కోరగా, "ప్రస్తుతం మేము విచారణ చేస్తున్నాము. ఇప్పటిదాకా ఎంత మొత్తం అవినీతి జరిగిందో నిర్ధారించలేదు. ఇది సాధారణ తనిఖీల్లో భాగంగా ఉండవచ్చు. అవినీతి జరిగిందని తేలితే, దాని మొత్తం విచారణ పూర్తయిన తర్వాతే తెలుస్తుంది. ఆరోపణలకు కేంద్రంగా ఉన్న శేఖర్ ప్రస్తుతం అందుబాటులో లేడు. అతని వెతకటం కొనసాగిస్తున్నాం" తెలిపారు. ప్రస్తుతం విచారణ సాగిస్తున్న విజిలెన్స్ అధికారులు పోస్టాఫీస్ అధికారుల నుండి రికార్డులు సేకరిస్తున్నారు. బాధితుల నుండి వివరాలు సేకరించే పనిలో ఉన్నారు.

పర్యాటక అభివృద్ధికి హోమ్‌స్టేలు సువర్ణావకాశం : కలెక్టర్

ప్రజాశక్తి - విజయవాడ : పర్యాటక రంగ సుస్థిర అభివద్ధికి, స్థానిక ప్రజలకు ప్రత్యక్షంగా ఆర్థిక ఫలాలు అందించడంలో హోమ్‌స్టేలు, బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ (బీ అండ్ బీ) విధానాలు కీలకపాత్ర పోషిస్తాయని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. ఔత్సాహికులు రాష్ట్ర ప్రభుత్వ పర్యాటక శాఖ హెూమ్‌స్టేస్/బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ పోర్టల్ http://homestays.staging.ap.gov.in లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య హాల్‌లో రాష్ట్ర పర్యాటక విధానం - హెూమ్‌స్టేస్, బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ విధానంపై సమన్వయ శాఖల అధికారులకు సోమవారం వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పర్యాటకులు స్థానిక ఇళ్లలో ఆతిథ్యం, సంస్కృతీ సంప్రదాయాల ఔన్నత్యాన్ని తెలుసుకోవడం, స్థానిక ప్రత్యేక రుచులను ఆస్వాదించడం వంటివి దీని ద్వారా వీలవుతుందన్నారు. రాష్ట్ర పర్యాటక పాలసీ (2024-29) ద్వారా ఈ రెండు విధానాలను అమలుచేయొచ్చని.. 2029 నాటికి రాష్ట్రవ్యాప్తంగా పదివేలకు పైగా రిజిస్టర్డ్ హోమ్‌స్టేలను ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుందని, ఈ నేపథ్యంలో జిల్లాలోనూ ఈ విధానాలపై పెద్దఎత్తున అవగాహన కల్పించి.. ఔత్సాహికులు వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకునేలా ప్రోత్సహించాలన్నారు. గ్రామీణ హోమ్‌స్టేలు, గిరిజన హోమ్‌స్టేలు, పట్టణ హక్షమ్‌స్టేలు, వారసత్వ హోమ్‌స్టేలు తదితరాల ఏర్పాటు ద్వారా ఆయా యజమానులకు చేకూరనున్న విద్యుత్, నీటి సరఫరా, ఆస్తి పన్ను తదితరాల్లో రాయితీ ప్రయోజనాలు, రెండు దశల పరిశీల ప్రక్రియ (పోలీస్ వెరిఫికేషన్, డీటీవో/పంచాయతీ కార్యదర్శి వెరిఫికేషన్), రిజిస్ట్రేషన్‌కు అవసరమైన పత్రాలు తదితరాలపై అవగాహన కల్పించాలన్నారు. హోమ్‌స్టేస్, బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ ఏర్పాటులో జిల్లాను నెం.1గా నిలిపేందుకు అధికారులు కషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఈసమావేశంలో పర్యాటక శాఖ ఆర్‌డీ వైవీ ప్రసన్నలక్ష్మి, టూరిజం మేనేజర్ రాజ్యలక్ష్మి, ఎన్‌టీఆర్ జిల్లా పర్యాటక అధికారి ఎ.శిల్ప, డీఆర్‌డీఏ, మెప్మా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

యాక్సిడెంట్స్ జోన్‌గా బస్టాండ్ ప్రాంతం

● ప్రైవేటు ట్రావెల్స్, వాహనాలతో రద్దీ ● అడుగుతీసి అడుగు వేయలేని పరిస్థితి
● పట్టించుకోని ఆర్‌టిసి, పోలీసు, రవాణాశాఖాధికారులు ● రెచ్చిపోతున్న ట్రావెల్స్ యజమానులు

ప్రజాశక్తి - విజయవాడ : ఆసియాలోనే అతి పెద్ద బస్‌స్టేషన్‌గా పేరుగడించిన పిఎన్ బస్‌స్టేషన్‌ను ప్రయివేటు ట్రావెల్స్, కార్లు, ఇతర ప్రయివేటు వాహనాలు కమ్మేస్తున్నాయి. దీంతో బస్‌స్టేషన్ ఎదురు ప్రధాన రహదారిపై తీవ్రమైన రద్దీ పెరిగిపోతూ...అడుగుతీసి అడుగు వేయలేని స్థితిలో...ఏ నిమిషం ఎటువంటి ప్రమాదం ముంచుకొస్తుందోననే భయాందోళనను సగటు ప్రయాణికుడు వ్యక్తం చేస్తున్నాడు. మరొక వైపున ఆర్టీసి రాబడికి ఈ ప్రయివేటు ట్రావెల్స్ తాకిడి భారీ స్థాయిలోనే గండికొడ్తున్నాయి. అయినా ఆర్టీసి అధికారులతో పాటు ట్రాఫిక్ పోలీసులు, రవాణా అధికారులు మామూళ్ల మత్తులో జోకుతూ ప్రయివేటు ట్రావెల్స్, కార్లు దోపిడీని నివారించడంలో ప్రేక్షక పాత్ర వహిస్తున్నారనే చర్చ అటు ఆర్టీసి ఉద్యోగులు, ఇటు సాధారణ ప్రయాణికుల్లో నడుస్తుంది. ప్రతి రోజూ తెల్లవారుజామున మూడు గంటల నుంచే ఈ ప్రయివేటు ట్రావెల్స్, కార్లు, ఇతర వాహనాల హడావుడి, వాటి దోపిడీ ప్రారంభమవుతుంది. తెల్లవారిన తరువాత ఏడెనిమిది గంటల వరకు ట్రావెల్స్ జోరు ఇక్కడ కనిపిస్తా ఉంటుంది. అలాగే సాయంత్రం 5 గంటల నుంచి ప్రారంభమై, రాత్రి 8 గంటల తరువాత పదులు సంఖ్యలో ట్రావెల్స్ పిఎన్ బస్‌స్టేషన్‌ను చుట్టుముట్టి, ప్రయాణికులను భారీ స్థాయిలో రాబడుతూ... అదే స్థాయిలో డబ్బును సదరు యజమానులు సొమ్ము

చేసుకుంటుంటారు. ఇలా రోజుకు వందల సంఖ్యలో ప్రయాణికులను రాబట్టి, వారి వారి గమ్యస్థానాలకు చేరవేస్తూ రూ. లక్షల్లో సొమ్ము చేసుకుంటున్నారు. పలానా పాయింట్ వద్ద ప్రయిణికులను ఎక్కించుకొని, దిగే చోట మాత్రమే ట్రావెల్స్ సర్వీసులు ఆపాల్సి ఉంటుంది. కానీ నిబంధనల లొసుగులను ఉపయోగించుకుంటూ...అధికారులను సైతం డబ్బు ఆశ చూపుతూ విజయవాడ సెంటర్‌గా పలు చోట్ల ఆపుతూ, పిఎన్ బస్‌స్టేషన్ ఎదురు ప్రధాన రహదారిపై కూడా ఆపేసి, ప్రయాణికులను (మిగతా 2లో)

ఫిట్నెస్ ఛార్జీలకు వ్యతిరేకంగా

10 నుంచి రవాణా వాహనాలు బంద్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : కేంద్రప్రభుత్వం రవాణా వాహనాల ఫిట్‌నెస్ చార్జీలు పెంచడాన్ని నిరసిస్తూ ఈ నెల 9వ తేదీ అర్ధరాత్రి నుండి వాహనాలను నిలిపివేసి బంద్ పాటించేందుకు తమిళనాడులోని వెల్లూరులో సోమవారం జరిగిన సౌత్ ఇండియా మోటార్ ట్రాన్స్ పోర్ట్ అసోసియేషన్ (సిమ్టా) సమావేశం పిలుపునిచ్చింది. రైల్వే గూడ్స్ షిప్ యార్డులకు వెళ్లే వాహనాలు , పౌర సరఫరాలకు ఉద్దేశించిన పన్నెండు సంవత్సరాల వయసు పైబడిన రవాణా వాహనాలు కలిగిన స్వయం ఉపాధి పొందుతున్న ఆపరేటర్లు ఈ బందులో పాల్గొంటారని సిమ్టా సౌత్ జోన్ అధ్యక్షులు పి.గోపాల్ నాయుడు కార్యదర్శి షణ్ముగప్ప, ఆలిండియా మోటార్ ట్రాన్స్ పోర్ట్ కాంగ్రెస్ సౌత్ జోన్ ఉపాధ్యక్షులు వై.వి.ఈశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఒక వెయ్యా 340 రూపాయలు మాత్రమే ఉన్న ఒక్కో వాహనం ఫిట్నెస్ ఛార్జీలను ఏకపక్షంగా 33 వేల రూపాయలకు పెంచుతూ కేంద్రప్రభుత్వం నవంబర్ 11న నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. ఫిట్నెస్ చార్జీల భారీ పెంపు పాత లారీల యజమానులను ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టిందన్నారు. ఇప్పటికే దక్షిణరాష్ట్రాల్లో వేలసంఖ్యలో లారీలు ఫిట్నెస్ చేయించుకోలేక నిలిచిపోయాయన్నారు. ఫిట్నెస్ ఛార్జీల విషయంలో పాత రేట్లనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, ఆ డిమాండ్ నెరవేరే వరకు 12 ఏళ్లకు పైబడిన లారీలు రోడ్లపై నడపకుండా ఆందోళన చేసేందుకు సిమ్టా సమావేశం తీర్మానం చేసినట్లు వారు తెలిపారు. ఈసమావేశంలో ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ, కర్ణాటక, పాండిచ్చేరి, కేరళ రాష్ట్రాల లారీ యజమానుల సంఘాల నాయకులు పాల్గొని ఈ తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

4లోగా కెవిఎస్, ఎన్‌విఎస్‌లలో బోధన, బోధనేతర సిబ్బంది భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దేశవ్యాప్తంగా ఉన్న 1288 కేంద్రీయ విద్యాలయాల్లో, 653 జవహర్ నవోదయ విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర సిబ్బంది భర్తీకి దరఖాస్తులు కోరుతున్నట్లు విజయవాడ కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ ఎస్.ఆదిశేష శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 4వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉందని తెలిపారు. మరింత సమాచారం కోసం cbse, kvs and nvs (http://www.cbse.gov.in/http//kvsan-gathan.nic.in/ and http://navodana.gov.in/) వెబ్‌సైట్‌ను పరిశీలించవచ్చని తెలిపారు. క్షేత్రీయ భాషా పండితులకు ఎన్‌విఎస్‌లో అవకాశం ఉందని తెలిపారు. 100 వేలకుపైగా ఉద్యోగాల నియామకం కోసం అర్హత కలిగిన అభ్యర్థులు 4వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఆకట్టుకున్న సినీ సంగీత విభావరి

విజయవాడ : సోమవారం రాత్రి గాంధీనగర్ ఆశిష్ స్టూడియోస్ లో సినీ సంగీత విభావరి జరిగింది. గాయకుడు, నిర్వాహకుడు గుండ్రాతి రంగరాజు తన కుమారుడు రవితేజ పుట్టినరోజు సందర్భంగా నిర్వహించిన కచేరీలో– ప్రముఖ సిద్ధాంతి టి. శ్రీనివాసరెడ్డి, కె. డేవిడ్ రాజు, కొండేటి శ్రీదుర్గా నాగమణి, ఝాన్సీ, శ్యాంప్రసాద్, జోసఫ్, రంజాన్ బీ, జి.మంగరాజు తదితరులు వివిధ సినిమాల్లో పాటలు పాడి ప్రేక్షకుల్ని అలరించారు. స్టూడియోస్ అధినేత సూర్య ట్రాక్స్ సమకూర్చారు.

ఘనంగా ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ వార్షికోత్సవం

సినీ హీరో సుమన్‌కు సత్కారం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ 35 వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం సాయంత్రం పాల ఫ్యాక్టరీ వద్ద ఉన్న సయ్యద్ అప్పలస్వామి కళాశాల ప్రాంగణంలో తమ్మిన గురుమూర్తి అప్పల నరసమ్మల కళావేదికపై ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ప్రముఖ సినీ హీరో సుమన్ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హీరో సుమన్‌ను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అలాగే సినీ హీరో కృష్ణ అభిమానులు హీరో కృష్ణపై రూపొందించిన క్యాలెండర్‌ను సుమన్ ఆవిష్కరించారు. గాంధీ దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు రాంపిళ్ళ జయప్రకాష్ మాట్లాడుతూ వివిధ కళారూపాల ద్వారా ప్రదర్శనలు ఇస్తున్న ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ వారిని అభినందించారు. ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ ద్వారా జాతిపిత మహాత్మా గాంధీ కి సంబంధించిన అంశాలపై అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను ఘంటసాల కల్చరల్ అసోసియేషన్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఎస్ కే. హుస్సేన్, సెక్రటరీ రోహిణి కాంత్ (చిన్ని) తదితరులు ఘనంగా సత్కరించారు. సాంస్కృతిక కార్యక్రమాలు, కళాకారుల నత్య ప్రదర్శనలు, మిమిక్రీ ,మ్యాజిక్ షో వంటి అంశాలు సభికులను అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ కరుమారి అమ్మన్ శక్తిపీఠం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ కరుమారి దాసు, నగర ప్రముఖులు యాబలూరి లోకనాథ శర్మ, ఇరుపిళ్ళ విజయలక్ష్మి, ప్రముఖ వ్యాపారవేత్త జి. బ్రహ్మయ్య, శారదా కళా సమితి అధ్యక్షులు డోకిపర్తి శంకరరావు, ఇండియన్ సివిలైజేషన్ గాంధీ ట్రస్ట్ డైరెక్టర్ తమ్మిన సోనియా, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు ఎన్ఎస్. నాయుడు, ఎస్ కే. నజీర్, డాక్టర్ టి. రాజు పాల్గొన్నారు.

పెంచలయ్య హత్య కేసు నిందితులను అరెస్టు చేయాలని కొవ్వొత్తుల ప్రదర్శన

విజయవాడ : పెంచలయ్యను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సోమవారం 14, 9, 15 డివిజన్లలో సిపిఎం ఆధ్వర్యాన కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. రామలింగేశ్వర నగర్ నాలుగు రోడ్లు కూడలిలో కొవ్వొత్తులు ప్రదర్శించి

పెంచలయ్యకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు సిటీ నాయకులు ఎన్.నాగేశ్వరరావు మాట్లాడుతూ డ్రగ్స్ మాఫియాకు వ్యతిరేకంగా పోరాడిన ప్రజానాట్యమండలి కళాకారుడు, యువజన నాయకుడు, సిపిఎం కార్యకర్త పెంచలయ్యను అతికిరాతకంగా గంజాయి ముఠా మూడు రోజుల క్రితం హత్య చేసిందన్నారు. హత్యకు గురైన పెంచలయ్య కుటుంబానికి రూ.50 లక్షలు ఆర్థిక సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పు సిటీ నాయకులు వి.గురు మూర్తి, వి.బి. రాజు, రవీంద్రబాబు, సిపిఎం స్థానిక నాయకులు జీకే.ప్రసాద్, మల్లేశ్వరరావు, నాగరాజు, ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ఐడియల్ హార్ట్ అండ్ హెల్త్ కేర్‌కు ఎంఎల్ఎ యార్లగడ్డ ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ రూరల్ : ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం నున్నలో ఐడియల్ హార్ట్ అండ్ హెల్త్ కేర్ ఆసుపత్రిని సోమవారం ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకటరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ యార్లగడ్డ మాట్లాడుతూ చెన్నై, ముంబై, బెంగళూరులోని ప్రధాన కార్పొరేట్ ఆసుపత్రుల నుండి ఆకర్షణీయమైన ఆఫర్లు వచ్చినప్పటికీ, గ్రామీణ ప్రాంతంలో హార్ట్ స్పెషాలిటీ ఆసుపత్రిని

ప్రారంభించిన కార్డియాలజిస్ట్ డాక్టర్ దినేష్ రెడ్డి పోలారెడ్డిని అభినందించారు. డాక్టర్ దినేష్ రెడ్డి తన తండ్రి పోలారెడ్డి సాంబిరెడ్డి ప్రేరణతో తన స్వస్థలానికి సేవ చేయాలని ఎంచుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గన్నవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గూడవల్లి నరసింహారావు, నున్న పిఎసిఎస్ అధ్యక్షుడు కలకోటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

"వేదాంత - సైన్స్' సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : పర్వతనేని బ్రహ్మయ్య సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, శ్రీ చైతన్య సరస్వత్ ఇన్‌స్టిట్యూట్, (పశ్చిమ బెంగాల్) సంయుక్త ఆధ్వర్యంలో పి.బి. సిద్ధార్థ ఆడిటోరియంలో ఈనెల 5, 6 తేదీల్లో నిర్వహించే వేదాంత - సైన్స్ రెండో అంతర్జాతీయ సమ్మేళనం గోడప్రతి ఆవిష్కరణ సోమవారం జరిగింది. పీబీ సిద్ధార్థ కళాశాల సెమినార్ హాలులో జరిగిన కార్యక్రమంలో శ్రీ చైతన్య సరస్వత్ ఇనిస్టిట్యూట్ (నసింగపల్లి, నవద్వీప్ ధామ్, పశ్చిమ బెంగాల్) అధ్యక్షులు డాక్టర్ శ్రీల భక్తివిజ్ఞానముని మహారాజ్, శాస్త్రవేత్త, శ్రీ చైతన్య సరస్వత్ మఠ్ అధ్యక్షులు డాక్టర్ శాంత మహారాజ్, సభ్యులు కృష్ణప్రసాద్ దాస్, ప్రిన్సిపాల్ డా. మేకా రమేశ్, డైరెక్టర్ వేమూరి బాబూరావు పాల్గొన్నారు.

కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్‌కు రాష్ట్రఅవార్డు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా సోమవారం కళాక్షేత్రంలో జరిగిన కార్యక్రమంలో అత్యధిక రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాలు చేపడుతున్న కష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్‌కు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఎన్జీవోగా అవార్డును మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రకటించారు. ప్రాజెక్టు మేనేజర్ వి.వి. సాంబశివరావును మంత్రి సత్యకుమార్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సమక్షంలో సత్కరించి ప్రశంసపత్రం, జ్ఞాపిక అందచేశారు.

నంది నాటకోత్సవాలు జరపాలి

విజయవాడ : నాటక రంగ అభివద్ధి కోసం ప్రభుత్వం నంది నాటకోత్సవాలు జరపాలని పలువురు సీనియర్ కళాకారులు, వివిధ నాటక సంస్థల ప్రతినిధులు సోమవారం ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. నాటకోత్సవాల నిర్వహణలో ఆయా నాటక సంస్థలకు భాగస్వామ్యం కల్పించాలని విన్నవించారు. రచయితలకు, దర్శకులకు శిక్షణ శిబిరాలు జరపాలని కోరారు. నంది నాటకోత్సవాల నిర్వహణకు సంబంధించిన ప్రాథమిక స్క్రూట్ నీ జడ్జెస్ గా నాటక రంగంలో నిష్ణాతులైన.. రిటైర్డ్ కళాకారులను, పోటీల్లో పాల్గొనని.. నిష్పాక్షిక పెద్దలను నియమించాలని సూచించారు. ముఖ్యమంత్రితో అత్యవసర భేటీ ఉన్నందున మేనేజింగ్ డైరెక్టర్ అందుబాటులో లేకపోవడంతో ఆఫీస్ మేనేజర్ శ్రీనివాస్ నాయక్ కు వినతిపత్రం అందించారు. నాటక రంగ అభివద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, మేనేజింగ్ డైరెక్టర్ కు ఈ రంగం అభివద్ధి పట్ల ప్రత్యేక ఆసక్తి ఉందని మేనేజర్ ఈ సందర్భంగా తెలిపారు. నాటక రంగ ప్రముఖులు, అరవింద ఆర్ట్స్ అధినేత గంగోత్రి సాయి నాయకత్వంలో వివిధ నాటక సంస్థల ప్రతినిధులు, సీనియర్ కళాకారులు జయ ప్రకాష్ (ఆలిండియా రేడియో రిటైర్డ్ అధికారి), పోలుదాసు రంగనాయకులు, జీవీ రంగారెడ్డి (సీనియర్ జర్నలిస్ట్), స్వామి, సూర్యదేవర జగన్నాథరావు, గంగుల నాగేశ్వరరావు, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, VENUGOPALA RAO PALAM(OLD NAME) S/O. RAMACHANDAR PALAM, residing at Door No.32-26-5/5, Karmika Nagar, Eluru Road, Machavaram, Vijayawada, NTR District-520004. My Name has been changed to **VENUGOPAL PALAM (New name) S/O. RAMACHANDRAN PALAM**. Here after my name is known as **VENUGOPAL PALAM (New name) S/O. RAMACHANDRAN PALAM.**

PUBLIC NOTICE

I, Pottapinjara Keerti Priya, holder of Passport No. U3263827, hereby declare that my mother s name was previously recorded as Shanta Mani Pottapinjara. Her correct name is **Santhi Mani Pottapinjara**. The earlier entry was incorrect. Please update the records accordingly.

మొదటిపేజీ తరువాయి

యాక్సిడెంట్స్ జోన్‌గా బస్టాండ్ ప్రాంతం

ఇబ్బడి ముబ్బడిగా ఎక్కించుకొని ప్రయివేటు ట్రావెల్స్ వాటి హవాను కొనసాగిస్తున్నాయి. నిబంధనల ప్రకారం ప్రయివేటు ట్రావెల్స్ , వాటి డ్రైవర్లు ఆర్టీసి బస్‌స్టేషన్ ఎదురు రహదారిపై పార్కింగ్ చేసుకొని సగటు ప్రయాణికుడిని ఎకిస్తుంటాయి. ఇదే రీతిలో కార్లు హడావుడి కూడా లేకపోలేదు. నిబంధనల ప్రకారం ఆర్టీసి బస్‌స్టేషన్‌కు రెండు కిలోమీటర్ల దూరంలో ప్రయివేటు ట్రావెల్స్ పార్కింగ్ చేయాల్సి ఉంటుంది. కానీ ప్రస్తుతం ఈ ప్రభుత్వ కాలంలో ప్రయివేటు ట్రావెల్స్ హడావుడి పెరిగిపోయింది. నిబంధనలకు నీళ్లొదిలి , నగరంలో పలు పాయింట్స్ వద్దకెళ్లి ప్రయాణికులను ఎక్కించుకొని, చివరకు ఆర్టీసి బస్టాండ్ వద్దకు చేరుకుంటున్న ట్రావెల్స్ ...ప్రధాన రహదారిపై పార్కింగ్ చేస్తూ...ప్రయిణికులను వందల సంఖ్యలో పలు ట్రావెల్స్ వారి వారి గమ్యస్థానాలకు చేరవేస్తున్నాయి. అంతేగాక చార్జీల మోత కూడా మోగుతుంది. ఆర్టీసి బస్టాండ్ సమీపంలో రహదారిపై పార్కింగ్ చేయనీయకుండా ఆర్టీసి అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోకపోగా, తమకెందుకులే చూస్తూ మిన్నకుండిపోతున్నారు. దీంతో ప్రయివేటుట్రావెల్స్ యాజమాన్యం రెచ్చిపోతూ...ఇష్టారాజ్యంగా నడుపుతున్నారు. నిత్యం తెల్లవారు జాము నుంచే హైదరాబాద్ నుంచి కానీ, ఇతర ప్రాంతాల నుంచి విచ్చేస్తున్న ట్రావెల్స్...బస్టాండ్ వద్దనే ప్రయాణికులను దింపేస్తుంటాయి. అలాగే రాత్రి సమయాల్లో 9 గంటల తరువాత బస్టాండ్ ఎదురు ప్రధాన రహదారిపై పార్కింగ్ చేస్తూ వందల సంఖ్యలోనే ప్రయాణికులకు ఎక్కిస్తూ భారీ మొత్తంలో ట్రావెల్స్ యాజమాన్యం సొమ్ము చేసుకుంటున్నారు. ఆర్టీసి రాబడికి గండిపడకుండా, పిఎన్ బస్‌స్టేషన్ ఎదురు ప్రధాన రహదారిపై ట్రావెల్స్ నిలబడనీయకుండా కట్టుదిట్టమైన చర్యలు పోలీసులు, ఆర్టీసి, రవాణా శాఖాఅధికారులు చేపట్టాలని సగటు ఆర్టీసి ఉద్యోగి వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికయినా ఆర్టీసి, ఇతరశాఖల అధికారులు సమన్వయంతో ట్రావెల్స్, ఇతర ప్రయివేటు వాహనాల బారి నుంచి ఆర్టీసిని కాపాడుకోవాల్సిన కర్తవ్యం ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పక తప్పదు. అలాగే రహదారిపై ట్రావెల్స్, కార్లు పార్కింగ్ చేయకుండా, ప్రమాదాలు జరగకుండా ఉండటానికి చిత్తశద్ధితో ఆయా శాఖల అధికారులు పని చేయల్సి ఉంటుందని నగటు ప్రయాణికుడు, ఆర్టీసి ఉద్యోగులు బహాటంగానే వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికయినా ఆర్టీసిలో సెక్యూరిటీ సిబ్బందిని, ఇతర ఫీల్డ్ స్టాఫ్‌ను ఎక్కువ మొత్తంలో రిక్రూట్ చేసుకోవాల్సి ఉంటుందని చెప్పక తప్పదు.

ఆరోగ్యకర సమాజంతోనే వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధ్యం

సంవత్సరాలు అయ్యేటప్పటికి 0.58 శాతానికి తగ్గిందని చెప్పారు. పదేళ్ల క్రితం 25 వేల కొత్త కేసులు నమోదైతే పదేళ్లలో 13 వేల కేసులకు తగ్గిపోయాయన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ ఎయిడ్స్ వ్యాధి పట్ల పూర్తి అవగాహన కల్గి ఉన్ననాడే ఉత్తమ సమాజ నిర్మాణం సాధ్యపడుతుందన్నారు. వ్యాధిని సకాలంలో గుర్తించి వైద్యం పొందితే వారి జీవిత కాలం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు గద్దె రామమోహనరావు, రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ నీలకంఠా రెడ్డి, సెకండరీ హెల్త్ డైరెక్టర్ కేబీఎన్.చక్రధర్ బాబు, పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ డాక్టర్ పద్మావతి, ప్రముఖ వైద్యులు డాక్టర్ సమరం, నెట్వర్క్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్ పాల్గొన్నారు. తొలుత స్నేహ, వాసవ్య మహిళా మండలి, శాంతి కల్చరల్ సొసైటీ కళాజాతాలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

పదవ తరగతి, ఇంటర్మీడియట్ మార్కుల లిస్టు మరియు టిసీ పోయినది

కృష్ణాజిల్లా, మొవ్వ మండలం, చినముత్తేవి గ్రామ పరిధిలోని డోర్ నెం 4-48 గల వాస్తవ్యులు మునిపల్లి శ్రీనివాస్ కుమారుడు మునిపల్లి ఆకాష్ అను నా యొక్క ఒరిజినల్ పదవతరగతి, ఇంటర్మీడియట్ మార్కుల లిస్ట్ మరియు టిసి పోయినది. హెూలీ స్పిరిట్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ మొవ్వ నందు పదవ తరగతి పదవ తరగతి ఎస్ ఎస్ సి బోర్డు వారి నుండి స్కూలు వారి ద్వారా PC/13/12212/0224563/M7 గల పదవ తరగతి మార్కులు లిస్ట్ మరియు ఉయ్యూరు చైతన్య కాలేజ్ ఇంటర్మీడియట్ బోర్డు 2024 రిజిస్టర్ నెంబర్ 2412228160. జిరాక్స్ నిమిత్తం నేను నా ఇంటి వద్ద నుండి కూచిపూడి వెళ్లే మార్గమధ్యలో పదవ తరగతి ఇంటర్మీడియట్ మార్కుల లిస్ట్ మరియు టిసి జారి పడిపోయినవి. వచ్చిన మార్గమంతా ఎంత వెతికినను, విచారించినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ దిగువ ఫోన్ నెంబర్ కు సమాచారం ఇవ్వగలరు.

ఇట్లు
మునిపల్లి ఆకాష్
సెల్ నెంబర్. 9160741630

పెంచలయ్య హత్య కేసు నిందితులను శిక్షించాలని నిరసనలు

బంటుమిల్లిలో నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉయ్యూరు : గంజాయి మత్తు బానిసలకు ఒక ప్రజా కళాకారుడు బలికావడం నీచ సంస్కృతికి నిదర్శనమని ప్రజానాట్యమండలి జిల్లా ఇంచార్జ్ కే శివ నాగేంద్రం అన్నారు. నెల్లూరు జిల్లా ప్రజా కళాకారుడు పెంచలయ్య హత్య రాష్ట్రవ్యాప్తంగా శాంతి భద్రతలకు విఘాతం కలిగిందని చెప్పడానికి ఇదొక నిదర్శనం అని అన్నారు. పెంచలయ్యకు శ్రద్ధాంజలి ఘటిస్తూ విజ్ఞాన కేంద్రం ఆవరణలో కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వేళ్ళునుకుని ఉన్న గంజాయిని పూర్తిగా నిషేధించకపోతే అనేక హత్యలు మానభంగాలు అఘాయిత్యాలు విపరీతంగా పెరుగుతాయని అన్నారు. గంజాయి మత్తుకు అధిక సంఖ్యలో విద్యార్థులు యువకులు అత్యంత ప్రభావితం అవుతున్నారని, శాంతి భద్రతలకు కుటుంబాలు నాశనం అవుతున్నాయని, ప్రభుత్వం గంజాయిపై ప్రత్యేక దాడులు నిర్వహించి కఠినమైన శిక్షలు అమలు చేయాలని ఆయన కోరారు. తొలుత పెంచలయ్య చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు కంభం కొండల బాబు, డివైఎఫ్ఐ నాయకులు పవన్ శేఖర్ నత్య కళాకారిణి గాయత్రి డాన్స్ చిన్నారులు తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-బంటుమిల్లి** : బంటుమిల్లిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్‌లో పెంచలయ్య దారుణ హత్యను ఖండిస్తూ సిపిఎం బంటుమిల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో నిరసన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సిపిఎం పార్టీ బంటుమిల్లి మండల కార్యదర్శి మాజేటి శివ శ్రీనివాసరావు మాట్లాడుతూ పెంచలయ్య హత్యకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. సిపిఎం సీనియర్ నాయకులు గొరిశెట్టి నాగేశ్వరరావు, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎల్ అజయ్ ఘోష్, సిపిఎం మండల కమిటీ సభ్యులు నాగిశెట్టి కష్ణ, రాంబాబు, నావిశెట్టి చంద్రశేఖర్, వెంట్రుపాటి శ్యాము పాల్గొన్నారు. **ప్రజాశక్తి - గుడివాడ** : పెంచలయ్యను దారుణంగా హత్యచేసిన వారిని కఠినంగా శిక్షించాలని సాహితీ స్రవంతి డిమాండు చేసింది. స్థానిక సుందరయ్య భవనంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాహితీ స్రవంతి అధ్యక్షులు సురేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో డ్రగ్ మాఫియా విచ్చలవిడిగా రెచ్చిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. నిందితులను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు. కార్యదర్శి వి.కె.కిషోర్, కోశాధికారి వై.కోటేశ్వరరావు, మహిళాసంఘం (ఐద్వా)కార్యదర్శి పి.రజని, సాహితీ స్రవంతి గౌరవాధ్యక్షులు అవిర్నేని వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.**ప్రజాశక్తి-కంకిపాడు** : పెంచలయ్యను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కోరుతూ ప్రజానాట్యమండలి, మహిళా సంఘం ఆధ్వర్యంలో తాడిగడపలో కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. అనంతరం ప్రజానాట్యమండలి కృష్ణా జిల్లా కార్యదర్శి కాసిం మాట్లాడుతూ గంజాయిని అరికట్టాలని కోరిన పెంచలయ్యను దారుణంగా హత్య చేయడం దుర్మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పెనమలూరు మండలం కార్యదర్శి నారాయణ, మహిళా సంఘం మండల కార్యదర్శి పాతాళ లక్ష్మి, ప్రజానాట్య మండలి మండల నాయకులు సత్యనారాయణ, డివైఎఫ్ఐ తాడిగడప సెక్రెటరీ సోమశేఖర్, మహిళా సంఘం భవాని తదితరులు పాల్గొన్నారు.

కంకిపాడులో...

ఉయ్యూరులో...

గుడివాడలో...

వీరబాబుకు నివాళి

ప్రజాశక్తి-ఉంగుటూరు (బాపులపాడు) : సిపిఎం, సిఐటియు నాయకుడుగా, ముఠా కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన తాటికొండ వీరబాబు (48) గుండె పోటుతో శనివారం యానాంలో మృతి చెందారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆయనకు భౌతికకాయానికి సోమవారం బాపులపాడు మండలం హనుమాన్‌జంక్షన్‌లో అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు, మండల పార్టీ నాయకులు తాళం మధు, కొత్తూరు కిషోర్, నల్లి ఆంజనేయులు, మహ్మద్ అబ్దుల్ బారీ, సిఐటియు ముఠా రంగాల నాయకులు నక్క వెంకటేశ్వరరావు, కాజా నాగరాజు, జగదభి రామ్ పాల్గొన్నారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాల పరిసర గ్రామాల ప్రజల ఆరోగ్య సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, అవనిగడ్డ నియోజకవర్గ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో, ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్, స్వచ్ఛ ఘంటసాల సంయుక్తంగా డిసెంబర్ 3వ తేదీ బుధవారం ఉదయం 8 గంటలకు నిర్వహించనున్న మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో గుండె సంబంధిత వ్యాధులు, మెదడు, నరాల సంబంధిత సమస్యలు, ఊపిరితిత్తుల, శ్వాస సంబంధిత వ్యాధులు తదితర అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కృష్ణా జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ గొర్రెపాటి వెంకట రామకృష్ణ, శ్రీకాకుళం డి సి ఛైర్మెన్ అయినపూడి భాను ప్రకాష్, కోపరేటివ్ బ్యాంకు అధ్యక్షులు బండి పరాత్పరరావు, పాల్గొన్నారు.

సిసి రోడ్డును ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ బోడే ప్రసాద్

సిసి రోడ్డు ప్రారంభం

ప్రజాశక్తి-కంకిపాడు : ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంతో కోట్లాది రూపాయలు వెచ్చించి సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం చేస్తున్నామని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ తెలిపారు. తాడిగడప మున్సిపాలిటీ పరిధిలో 70.78 లక్షలతో పోరంకి సర్కిల్ కేసీపీ కాలనీలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎంఎల్ఎ ప్రారంభించి మాట్లాడారు. పెనమలూరు నియోజకవర్గ పరిధిలో తాడిగడప మున్సిపాలిటీలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

ఆసక్తి గల రైతులు పేర్లు నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-ఘంటసాల : ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాల వారి ఆధ్వర్యంలో పరిశోధనతో కూడిన విత్తనోత్పత్తి చేయడానికి ఆసక్తిగల రైతులు నమోదు చేసుకోవాలని సమన్వయ కర్త డాక్టర్ డి సుధారాణి కోరారు. ఈ సందర్భంగా సుధారాణి మాట్లాడుతూ రబీ కాలానికిగాను బయోఫోర్టిఫైడ్ వరి, మొక్క జొన్న పంట వేయడానికి ఆసక్తి గల రైతులకు పరిశోధన నిమిత్తం విత్తనం అందించి ఉచితంగా అందిస్తామన్నారు. కావున రబీ కాలంలో వరి, మొక్క జొన్న పంటలు సాగు చేసే ఆసక్తి గల రైతులు డిసెంబర్ 5 లోపు కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాలను సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

పలుచోట్ల డిప్యూటీ ఎంపిడిఒల బాధ్యతల స్వీకరణ

గుడ్లవల్లేరులో ఎలిషారావును సత్కరిస్తున్న దృశ్యం

కంకిపాడు మండల గ్రామ సచివాలయాల అధికారిగా బాధ్యతలు స్వీకరిస్తున్న బాపూజీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడ్లవల్లేరు మండల డిప్యూటీ ఎంపీడీవోగా వి. ఎలిషారావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. అంగలూరు గ్రామపంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఎలిషారావుకు పదోన్నతి పై డిప్యూటీ ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టారు. ఆయనకు ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్, డిప్యూటీ ఎంపీడీవో అంజనాదేవి, కార్యదర్శులు ఏజెన్ నరసింహారావు, రమణ పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు.

చల్లపల్లి డిప్యూటీ ఎంపీడీవో గా బాలాజీ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి డిప్యూటీ ఎంపీడీవోగా ఎం. బాలాజీ సోమవారం బాధ్యతలను చేపట్టారు. మచిలీపట్నం డిపిఓ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేసిన బాలాజీ పదోన్నతిపై చల్లపల్లి డిప్యూటీ ఎంపీడీవో గా నియమితులయ్యారు. మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు

కంకిపాడు మండల గ్రామ సచివాలయాల అధికారిగా బాపూజీకి పదోన్నతి

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు మండల గ్రామ సచివాలయాల అధికారిగా పునాదిపాడు కార్యదర్శి దివి బాపూజీ పదోన్నతి పొందారు. దీంతో సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన బాపూజీని సర్పంచ్ ముసిబోయిన విజయకుమారి, మాజీ సర్పంచ్ ఎం వెంకటేశ్వరరావులు అభినందించారు.

ఘంటసాల డిప్యూటీ ఎంపీడీఓ శివ రామ ప్రసాద్

ప్రజాశక్తి-ఘంటసాల : ఘటసాల మండల గ్రామ సచివాలయాల డిప్యూటీ ఎంపీడీఓ యార్లగడ్డ శివ రామ ప్రసాద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అధికారులు గ్రామపంచాయతీ కార్యదర్శులు సర్పంచ్ ఆయనను సత్కరించారు. శివరామ ప్రసాద్ కత్తివెన్ను మండలం లక్ష్మీపురం పంచాయతీలో గ్రేడ్ -1 పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తూ పదోన్నతిపై ఘంటసాల డిప్యూటీ ఎంపీడీఓగా వచ్చారు. శివరాం ప్రసాద్ గతంలో ఘంటసాల మండలం మల్లంపల్లి పంచాయతీ కార్యదర్శిగా పనిచేశారు.

ఉంగుటూరు డిప్యూటీ ఎంపిడిఓగా వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి-ఉంగుటూరు : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డిప్యూటీ ఎంపిడిగా కైతేపల్లి వెంకటేశ్వరరావు పదవీ బాధ్యతలు స్వీకరించారు. విజయవాడ రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై ఉంగుటూరుకు వచ్చారు. ఈ కార్యక్రమం లో ఎఒ ప్రసాద్ పాల్గొన్నారు.

నిబంధనలు సడలించి ధాన్యం కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-కోడూరు : ధాన్యాన్ని తేమతో సంబంధం లేకుండా ప్రభుత్వ నిబంధనలను సడలించి కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సహాయ కార్యదర్శి యద్దనపూడి మధు అన్నారు. సోమవారం కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని ఇస్మాయిల్ బేగ్ పేట గ్రామంలో కోత కోసిన ధాన్యాన్ని రోడ్లపై ఆరబెట్టుకున్న రైతులతో మాట్లాడి వారు పడుతున్న సమస్యలను గురించి తెలుసుకున్నారు. అనంతరం రైతులతో కలిసి కోడూరు మండలం తాసిల్దార్ కార్యాలయానికి వెళ్లి తహశీల్దారు సౌజన్య కిరణ్మికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు ఆవుల బసవయ్య, రేపుల యోగ ప్రకాష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ కరిముల్లా, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పోలబత్తిన మోహన్ రావు, కొప్పనాతి తాతయ్య, రైతులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులు పింఛన్లు పంపిణీ చేయడం తగదు



వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు మండల ప్రజా ప్రతినిధులను అగౌర పర్చడాన్ని ఖండిస్తూ మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎంపీడీవో మహమ్మద్ ఇమ్రాన్‌కు వినతి పత్రాన్ని సోమవారం అందజేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి నియమించిన ప్రభుత్వ ఉద్యోగులు మండలంలోని ప్రతి గ్రామంలో తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులను పక్కన పెట్టుకుని పెన్షన్ నగదును వారి చేత లబ్ధిదారులకు పంపిణీ చేయటాన్ని ఖండించారు. గ్రామాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి చెందిన ప్రజాప్రతినిధులుగా ఉన్నా కేవలం తెలుగుదేశం పార్టీకి చెందిన వారు అని ఒకే ఒక అర్హతతో పెన్షన్లు వారి చేత పంపిణీ చేస్తున్నారని అన్నారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులను అగౌరపరచటం అన్యాయ మని అన్నారు. ప్రజా ప్రతినిధులకు గౌరవం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ కోటప్రోలు నాగు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు జాన్ బిన్నీ లింగం పోస్టల్ రాజు పాల్గొన్నారు.

రంగుమారిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

ప్రజాశక్తి-మొవ్వ : మండల వ్యాప్తంగా రోడ్లపై పట్టాలపై ఉన్న రైతుల ధాన్యాన్నికి గోనె సంచులు సప్లై చేసి కొనుగోలు ప్రక్రియ ప్రారంభించి రైతన్నలను, కౌలు రైతులను ఆదుకోవాలని ఎ పి కౌలు రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు డిమాండ్ చేశారు. మండలంలో మొంథా తుఫాన్ వలన మానుగాయ వచ్చిన వరి పంటకు నిబంధనలు సడలించి కొనుగోలు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు విషయంలో మాటల తప్ప చేతలలో రైతులను ఆదుకుంటుందన్న విశ్వాసం సన్నగిల్లిందన్నారు. కావున ప్రభుత్వం రంగు మారిన ధాన్యాన్ని ముందు కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి : కలెక్టర్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బెంజ్ సర్కిల్ సమీపంలోని వాసవ్య మహిళా మండలిలో సోమవారం అనాథ బాలలతో ఏర్పాటు చేసిన అల్పాహారం విందులో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ లైగింక జీవితంలో కొందరు తాత్కాలిక సుఖానికి లోనై అడ్డదారులు తొక్కడం ద్వారా ఎయిడ్స్ వ్యాధిని కొనితెచ్చుకుంటున్నారన్నారు. తద్వారా వారి జీవితాలను నాశనం చేసుకోవడమే కాక ప్రాణాలు కోల్పోయి బిడ్డలను అనాథలను చేయడం దురదృష్టకరమన్నారు. ఎయిడ్స్ మహమ్మారిని సమూలంగా రూపుమాపి ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాల్సిన అవసరం ఉందన్నారు. సమాజానికి బయపడి కొంత ముంది వ్యాధిగ్రస్తులు చికిత్స చేయించుకోవడంలేదన్నారు. వ్యాధి లక్షణాలు కలిగిన వారు పరీక్షలు నిర్వహించుకుని అవసరమైన మందులను పౌష్టికాహారాన్ని తీసుకుని వ్యాధిని నివారించుకోగలుగుతారన్నారు. ఎయిడ్స్ వ్యాది పట్ల అవగాహన పెరిగిందని, తద్వారా బాధితుల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పట్టిందన్నారు. సమాజం నుంచి ఎయిడ్స్ వ్యాధిని దూరం చేయాలే తప్ప వ్యాధిగ్రస్తులను కాదన్నారు. ఎయిడ్స్ వ్యాధికి గురైనా వారి

చిన్నారులను వాసవ్య మహిళా మండలి అక్కున చేర్చుకుని ఆదరించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వాసవ్య మహిళ మండలి కార్యదర్శి డా.జి.రష్మి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డా.జి.సమరం, వాసవ్య మహిళా మండలి అధ్యక్షురాలు డా. ది కీర్తి, మెడికల్ డైరెక్టర్ డా.పి. దీక్ష, గోర సైన్స్ సెంటర్ డైరెక్టర్ జి.నియంత, ఎమిక్యూర్ ఫార్మా లిమిటెడ్ ప్రతినిధి మల్లికార్జునరావు పాల్గొన్నారు. **తిరువూరు:** తిరువూరు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణ నుంచి ప్రారంభమైన ర్యాలీలో ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, పారా మెడికల్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రేష్మాబేగం, ప్రభుత్వాసుపత్రి

అభివృద్ధి కమిటీ డైరెక్టర్ ఎ.ప్రసాద్ పాల్గొన్నారు. **మైలవరం:** ఎయిడ్స్ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని స్థానిక వైద్య విధాన పరిషత్ వైద్యాధికారి డాక్టర్ జయప్రకాష్ పిలుపునిచ్చారు. వైద్య ఆరోగ్యశాఖ, రైడ్స్ ఆధ్వర్యంలో మైలవరం పట్టణంలో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. **జగ్గయ్యపేట:** ప్రభుత్వ హాస్పిటల్, జేఆర్‌సి కాలేజ్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురామ్, తాళ్లూరు వెంకటేశ్వర్లు కానూరు కిషోర్ సుధాకర్ పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామ పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, హాస్పిటల్ కమిటీ చైర్మన్ వేపూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సిఐటియు పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : సిఐటియు అఖిలభారత మహాసభల పోస్టర్లను జిల్లా అధ్యక్షులు ఏ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు సిహెచ్.సుధాకర్ ఆవిష్కరించారు. రెడ్డిగూడెం మండల కేంద్రంలోని

బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు సిఐటియు అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు పరమేశ్వరరావు, సిఐటియు మండల కమిటీ సభ్యులు నాగరాజు పాల్గొన్నారు.

డిజిటల్ బోధన పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: జిఎన్‌ఆర్‌ఎంసి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు డిజిటల్ పద్ధతుల ద్వారా బోధన అందిస్తున్న సుజనా

ఫౌండేషన్, సీడ్స్ ఇంపాక్ట్ ఐఓటీ ల్యాబ్ పట్ల కలెక్టర్ లక్ష్మీశా సంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో పీజీఆర్‌ఎస్ కార్యక్రమం సందర్భంగా ల్యాబ్‌ను ప్రదర్శించారు. కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇన్ఫర్మేషన్స్ ఫర్ గ్రోత్ త్రూ ఎంకరేజింగ్ ఇన్నోవేషన్స్ అనే లక్ష్యంతో జిల్లా కేంద్రాల్లో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడ్స్ అకాడమిక్ మేనేజర్ నర్సింగ్ దాస్, సిబ్బంది వేణుగోపాల్, ప్రణతి పాల్గొన్నారు.

కొత్త పింఛన్లు మంజూరు చేయాలి

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: కొత్త పింఛన్ల మంజూరు కోసం లబ్ధిదారులు ఎదురుచూస్తున్నా కూటమి ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడం అన్యాయమని సిపిఎం కార్పొరేటర్ బి. సత్యబాబు అన్నారు. సోమవారం 50వ డివిజన్లో పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో సత్యబాబు పాల్గొని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది సతీష్, అనురాధ, శ్రీను, ఎస్ కే సలీం పాల్గొన్నారు.

వరి రైతుల్లో ఆందోళన

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: వాతావరణ మార్పులతో రైతులకు కంటి మీద కునుకు కరువైంది. దిత్వా తుపాను నేపథ్యంలో ఆకాశం మేఘావృతమై పలుచోట్ల చిరుజల్లులు పడటంతో నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల్లోని వరి రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే వర్షాలు పడటంతో ఈ సంవత్సరం సాగు బాగుంటుందనే ఆశతో రైతులు ఉత్సాహంగా సాగు పనులు చేపట్టారు. అధిక శాతం వరి రైతులు కోతలు కోసి ధాన్యాన్ని కల్లాల్లో ఆరబెట్టారు. కొంతమంది రైతులు వరి కోసేందుకు సమయాత్తం అవుతున్నారు. ఈ క్రమంలో వాతావరణ మార్పులతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వరి పంట కోత కోసేందుకు కూలీల కొరతతో పాటు తుఫాన్ హెచ్చరికలను ఆసరాగా తీసుకున్న వరి కోత యంత్రాల నిర్వహకులు గత ఏడాది వరి కోత కోసేందుకు గంటకు మూడు వేల రూపాయలు తీసుకోగా ఇప్పుడు రూ.4 వేలు తీసుకుంటున్నారని రైతులు వాపోతున్నారు.

కర్లపాటికి అభినందన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: గత రెండున్నర దశాబ్దాలుగా జగ్గయ్యపేట

నియోజకవర్గ పరిధిలో వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ఇటీవలే ఐఎస్‌ఓ 9001-2015 గుర్తింపు పొందిన కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, సామాజికవేత్త కర్లపాటి వెంకటశ్రీనివాసరావును పలువురు అభినందించారు. ట్రస్ట్ కార్యాలయంలో ఎన్టీఆర్ జిల్లా ఆర్యవైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి నాళ్ల చినసత్యంబాబు కర్లపాటిని శాలువతో సత్కరించి అభినందించారు. ట్రస్ట్ భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు కర్లపాటి వెంకట అచ్చుత రాజారావు, రాయపూడి వెంకటేశ్వరరావు, రమేష్, డాక్టర్ అనిల్, శ్రేయస్సు ప్రతినిధులు విజయకుమారి రాజశేఖర్, లక్ష్మి, లెప్రా ప్రతినిధి బాష పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రైవేటీకరించొద్దు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని స్మార్ట్ కిచెన్ల పేరుతో ప్రైవేట్ వారికి అప్పగించాలనే ఆలోచనలను ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని మధ్యాహ్న భోజన పథకం ఏజెన్సీ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కుంచెం రాజేశ్వరి, బత్తుల మంగమ్మ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఎంఈఓ పుష్పలతకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక నిర్వహణ నుండి తప్పుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తుందన్నారు. అన్ని పాఠశాలల్లో వంట షెడ్లను శాశ్వత ప్రాతిపదికన నిర్మించి, ఒక్కొక్క విద్యార్థికి కనీసం రూ.20 చొప్పున మెనూ చార్జీలు కేటాయించి, స్థానికంగా కార్మికులే వంట చేసి పిల్లలకు ఆహారాన్ని అందించాలని, స్మార్ట్ కిచెన్ల పేరుతో ప్రైవేట్ సంస్థలకు పథకాన్ని అప్పగించే ఆలోచనలను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పగడాల రాజేశ్వరి, జూపూడి లక్ష్మీ, కోటేశ్వరి, కోటికలపూడి లక్ష్మీ, జి ఉషా, పూర్ణ, కళ్యాణి, శిరీషా పాల్గొన్నారు.

రిటైనింగ్ వాల్స్ నిర్మించాలి : సత్యబాబు

ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక 50 డివిజన్‌లో వర్షానికి కూలిపోయిన రిటైనింగ్ వాల్స్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు కోరారు. ఈ మేరకు డివిజన్‌లో నెలకొన్న పలు సమస్యలను పిజిఆర్‌ఎస్ కార్యక్రమంలో నగర కమిషనర్ ధ్యానచంద్రకు వినతిపత్రాన్ని సత్యబాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న రిటైనింగ్ వాల్స్ నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయడానికి పాలనపరంగా మంజూరు అయినప్పటికీ దాని నిర్మాణ పనులు ప్రారంభించకపోవడం వల్ల స్థానిక ప్రజలు అనేక రూపాల్లో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కమ్యూనిటీ హాల్ నిర్మాణంతో పాటు రిటైనింగ్ వాల్స్ నిర్మాణ పనులు సత్వరమే చేపట్టాలని కోరారు.

విద్యార్థులకు నాసా కిట్లు అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల

విద్యార్థులకు సోమవారం స్థానిక శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ చేతులమీదుగా నాసా కిట్స్ అందజేశారు. ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల్లో విద్యార్థులంతా ఆసక్తిని కనపరిచి వారి యొక్క ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. నాసా కిట్స్ పొందిన విద్యార్థులను ప్రిన్సిపాల్ ఎస్ హనుమంతరావు, జోనల్ డీన్ వంగూరి కష్ణ, నాసా ఇన్చార్జి జై నరసింహారావు అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజిఎం మురళీకృష్ణ, ఆర్ ఐ టి వినోద్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

వైసిపి సంతకాల సేకరణ

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పశ్చిమలోని 46వ డివిజన్ సాయిరామ్ సెంటర్ వద్ద సోమవారం మేయర్ రాయన భాగ్యలక్ష్మి, రాయన నరేంద్ర ఆధ్వర్యంలో రచ్చబండ, సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దుర్గమ్మ సేవలో నటుడు నరేష్

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: తెలుగు చలనచిత్ర నటులు నరేష్ కనకదుర్గమ్మను సోమవారం దర్శించుకున్నారు. ఆయనకు దేవస్థానం సిబ్బంది అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం అమ్మ వారి శేష వస్త్రం, ప్రసాదాలను అందజేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: అనిగండ్లపాడు గ్రామానికి చెందిన జోరిగ నరసింహారావు గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. అనిగండ్లపాడు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్‌లో ప్రముఖ పాత్ర పోషించిన నరసింహారావుకు నివాళులర్పించి రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని యూనియన్ నాయకులు కుటుంబ సభ్యులకు సోమవారం అందజేశారు.

రామచంద్రాపురంలో సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఎ.కొండూరు: మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ మహిళా సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం గ్రామ

సచివాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి పి.ఆనందరావు మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి ఎద్దడి నెలకొందన్నారు. రాత్రివేళ వీధి దీపాలు వెలగక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతర్గత రోడ్లు సరిగ్గా లేకపోవడంతో చిన్నపాటి వర్షానికే మోకాలి లోతు బురదలో నడవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల వర్షం పడినప్పుడు మురుగునీరు రోడ్డుపైకి, గృహాల్లోకి వస్తోందన్నారు. అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి కోటిరెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం మండల కార్యదర్శి ఆళ్ల ఉమాదేవి, చింతపల్లి శివ పార్వతి, చల్లా దుర్గా, భక్తుల వెంకటలక్ష్మి, బత్తుల రమణ, తుళ్లూరు లక్ష్మయ్య, చల్లా శివ తదితరులు పాల్గొన్నారు.

12న గన్నవరంలో బాలోత్సవం

పోస్టరు ఆవిష్కరిస్తున్న బొడ్డు నాగేశ్వరరావు, తదితరులు

ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) : విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే లక్ష్యంతో గన్నవరంలో బాలోత్సవం ఈనెల 12వ తేదీన నిర్వహిస్తున్నామని మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో సోమవారం బాలోత్సవం (పిల్లల పండుగ) పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొడ్డు నాగేశ్వరరావు మాట్లాడుతూ మూఢ విశ్వాసాలను వ్యతిరేకిస్తూ విద్యార్థులకు శాస్త్రీయ దక్పథాన్ని పెంపొందించే ప్రయత్నమే ఈ బాలోత్సవం ఉద్దేశం అని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడానికి ఈ పండుగ తోడ్పడుతుందన్నారు. "విద్యార్థులంతా ఒక్కటే, అందరం భారతీయులం" అనే భావజాలంతో పోటీలు నిర్వహిస్తున్నట్లు మని అన్నారు. బాలోత్సవ కార్యనిర్వాహక అధ్యక్షులు గన్నె వెంకట్రావు మాట్లాడుతూ ఈ ఉత్సవాన్ని గత మూడేళ్ళ గా విజయవంతంగా నిర్వహిస్తున్నామని, గన్నవరంతో పాటు ఉంగుటూరు, బాపులపాడు మండలాల నుండి వందలాది మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు. బాలోత్సవంలో పాల్గొనే విద్యార్థులు తమ పేర్లను డిసెంబరు 8వ తేదీ నాటికి నిర్వాహకులకు సమర్పించాలని కోరారు. ప్రధాన కార్యదర్శి క్రా వరప్రసాద్ మాట్లాడుతూ జూనియర్స్, సీనియర్స్ మరియు సబ్-జూనియర్స్ అనే విభాగాలలో పోటీలు నిర్వహిస్తామని. ఈ పోటీలలో చిత్రలేఖనం, స్పాట్ డ్రాయింగ్, వ్యాసరచన, స్పెల్ బీ మ్యాప్, మెమరీ టెస్ట్, వక్తృత్వం, పద్యం-భావం, తెలుగులో మాట్లాడటం, కథ చెప్పడం, క్విజ్, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. సబ్-జూనియర్స్ విభాగంలో ఫ్యాన్సీ డ్రెస్ పోటీకి పాఠశాల నుండి ఒక ప్రతినిధి మాత్రమే పాల్గొనవచ్చుని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు (ఇన్చార్జి) బి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నూతన వ్యాపారాన్ని ప్రారంభిస్తున్న హసీమ్ బేగ్

వ్యాపారాలతో ఆర్థికాభివృద్ధి సాధించాలి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : ఉన్నత చదువులు పూర్తయిన తర్వాత ఉద్యోగాల కోసం ఎదురుచూసే యువత కాలాన్ని వృథా చేయకుండా ప్రణాళికతో వ్యాపారాలు ప్రారంభించి ఆర్థిక అభివృద్ధి సాధించాలని రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ హసీమ్ బేగ్ పేర్కొన్నారు. సోమవారం నగర పరిధిలోని ఇనగుదురుపేటలో పోలీస్ స్టేషన్ సమీపంలో షేక్ బాజానీ నూతనంగా ఏర్పాటు చేసిన హలీమి మార్బుల్స్ స్టోర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. స్వయం ఉపాధి సాధన దిశగా యువత అడుగులు వేస్తున్నారని అభినందించారు. మార్బుల్స్ వ్యాపారం దిన దిన ప్రవర్థమానంగా ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

ధాన్యం కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి : సింహాద్రి

ప్రజాశక్తి-కోడూరు : అకాల వర్షాల కారణంగా ధాన్యాన్ని అరబెట్టుందుకు రైతులు పడుతున్న ఇబ్బందులు గురించి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతు విభాగం రీజనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింహాద్రి రమేష్ బాబు అడిగి తెలుసుకున్నారు. సోమవారం కోడూరు మండలంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పలు గ్రామాలు పర్యటించి మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోడూరు మండలమే కాకుండా అవనిగడ్డ నియోజకవర్గం వ్యాప్తంగా ధాన్యాపు రాశులను ఇలా వర్షంగా కారణంగా అరబెట్టకుంగా రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం తక్షణమే ధాన్యం త్వరగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, లేకుంటే రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ యంత్రాల వరి కోత కోసే ధాన్యాన్ని మూడు నాలుగు రోజులు అవుతుందని, ధాన్యాన్ని అరబెట్టడానికి వర్షం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. తేమ 17 శాతం ఉంటే 1770 రూపాయలకు 30 శాతం ఉంటే 1560 రూపాయలు కొంటున్నామని స్థానిక ఎమ్మెల్యే కుమారుడు వెంకట్రాం వచ్చి చెప్పి వెళ్ళాడని, కానీ ఇంత వరకు ఎవరు కొనడానికి రాలేదని, అసలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కోడూరు జడ్పిటిసి యాదవరెడ్డి సత్యనారాయణ, కోడూరు మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరిశే మాధవరావు, ఉల్లిపాలెం సర్పంచ్ వెర్రి శీను, ఎంపీటీసీ బడే గంగాధర్ పాల్గొన్నారు.

5న తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఈనెల 5వ తేదీన జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థల్లో మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల (పేరెంట్ టీచర్స్) సమావేశం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వెల్లడించారు. సోమవారం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం హాలులో మెగా తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంపై పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో మూడవసారి మెగా పేరెంట్ టీచర్స్ సమావేశం నిర్వహించను న్నామన్నారు. గతంలో నిర్వహించిన రెండు సమావేశాలు చాలా విజయవంతం అయ్యాయన్నారు. అయితే ఈసారి జిల్లాలోని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు అంటే ప్రాథమిక పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో మాత్రమే సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి భవిష్యత్తు బాగా రాణించాలంటే విద్యార్థుల తల్లిదండ్రుల ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ఈ సమావేశం తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మధ్య వారధి లాగా పనిచేస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులకు వారి పిల్లల హోలిస్టిక్ పురోగతి కార్డులను అందజేస్తామని అందులో ఏ విద్యార్థి ఏ స్థాయిలో ఉన్నారో వారికి తెలుస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి పి వి జె రామారావు పాల్గొన్నారు.

నేటి నుంచి దోకిపర్రులో బహ్మోత్సవాలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : దోకిపర్రు మహాక్షేత్రంలో ఉన్న వెంకటేశ్వర స్వామి దశమ వార్షిక సాలకట్ల బ్రహ్మోత్సవాలు మంగళవారం నుంచి నాలుగు రోజుల పాటు జరగనున్నాయి. ఉత్సవాల ప్రారంభ సూచికంగా సోమవారం పరివార ధ్వమూర్తులకు వేద పండితులు ఏకాంత అభిషేకం, కోయిల్ ఆళ్వార్ తిరుమ ంజనం నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉత్సవ మూర్తులకు విశేష తిరుమంజనం, సేనాధిపతి ఉత్సవం, అంకురారోపణం, పల్లకి వాహనం సేవలు నిర్వహిస్తారు. బుధవారం ధ్వజారోహణం, సూర్య ప్రభ వాహనం, పెద్ద శేషవాహనోత్సవ సేవ, గురువారం గజవాహనోత్సవం, రథోత్సవం, గరుడోత్సవం, శుక్రవారం చూర్ణోత్సవం, చక్రస్నానం, విశేష శ్రీ శ్రీనివాస కళ్యాణం , చంద్రప్రభ వాహనోత్సవం సేవలు నిర్వహిస్తారని ఆలయ వ్యవ స్థాపక ధర్మకర్తలు పీవీ కృష్ణారెడ్డి, సుధారెడ్డి తెలిపారు.

విద్యార్థిపై దాడి అమానుషం

ప్రజాశక్తి-మోపిదేవి : మోపిదేవి హైస్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి గుర్రం నాగ సంతోష్‌పై అటెండర్ శ్రీధర్ చేసిన అమానుష దాడిని దోవా గోవర్ధన్ తీవ్రంగా ఖండించారు. సోమవారం బాలుడి ఇంటికి వెళ్లి బాలుడి ఒంటిపై గాయాలు చూశారు. అనంతరం మాట్లాడుతూ బాలుడిపై దాడి విషయంలో పూర్తి బాధ్యులుగా హెచ్ఎంపై చర్యలు తీసుకోవాలన్నారు. అనాధికారికంగా ఒక అటెండర్‌ను నియమించి అతనితో పర్సనల్ పనులు చేయించడం, స్కూల్ టీచర్స్ అటెండెన్స్ వేయడం, క్లాసులు చెప్పడం, మిడ్డే మీల్స్ వ్యవహారాలు సైతం చూస్తూ పిఈటిని పక్కన పెట్టి విద్యార్థులను కట్టడి చేసే పేరుతో పైచాచికంగా వ్యవహరించడం తగదన్నారు.

ధాన్యం రైతులను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఇటీవల కాలంలో వరుసగా సంభవించిన మొంథా, దిత్వా తుఫాన్ ప్రభావానికి కృష్ణా జిల్లాలో దెబ్బతిన్న రంగు మారిన, బురిగిపోయిన, అధికశాతం తేమ ఉన్న వరి ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలని కోరుతూ ఏపీ రైతు సంఘం కృష్ణా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ డికె బాలాజీని కలిసి వినతి పత్రం అందజేశారు. అలాగే జిల్లాలో కొన్ని మండలాల్లో గోని సంచుల కొరత తీవ్రంగా ఉందని కాబట్టి వెంటనే రైతులకు సరిపడ గోనె సంచులు అందించాలని కోరారు. ప్రస్తుతం వాతావరణం ప్రతికూలంగా ఉండటం వలన రైతాంగం తీవ్ర ఆందోళనకు ఒత్తిడికి గురవుతున్నారని, ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాహనాల ద్వారా సంబంధిత మిల్లులకు పంపించే ఏర్పాటు చేసి. అక్కడ మిల్లర్లతో తేమ శాతం తో ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు. అలాగే గత నెలలో సంభవించిన మొంథా తుఫాన్ నష్టపరిహారాన్ని రైతులు, కౌలు రైతుల ఖాతాలో వెంటనే జమచేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి గొరిశెట్టి నాగేశ్వ రావు, సంఘ నాయకులు లంకదాసుల. అజయ్ గోష్, వెంట్రపాటి రాంబాబు, కొల్లూరు శ్యామ్ సుందరరావులు ఉన్నారు.

అదనపు తరగతి గదులు, సచివాలయ భవన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలి : సిపిఎం

బంటుమిల్లి మండలం పెందుర్రు గ్రామంలో అసంపూర్తిగా నిలిచిపోయిన జెడ్పీ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదులు, సచివాలయ భవన నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలని కోరుతూ సిపిఎం నాయకులు సోమవారం కలెక్టర్ డీకే. బాలాజీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడిచినా, నాడు-నేడు పథకంలో చేపట్టిన ఈ నిర్మాణాలు మధ్యలోనే ఆగిపోవడంతో విద్యార్థులు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారని తెలిపారు. పెందుర్రు గ్రామంలో జల జీవన్ మిషన్, సుజల స్రవంతి పథకం కింద రూ. 48 లక్షల వ్యయంతో కొత్త పైప్‌లైన్లు, వాటర్ ఫిల్టర్లు ఏర్పాటు చేసినప్పటికీ, వాటిని ప్రారంభించ కపోవడంతో పాడైపోతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పెందురు శాఖ సభ్యులు లంకదాసుల అజయ్ గోష్, వెంట్రపాటి రాంబాబు, కొల్లూరు శ్యామ్ సుందరరావు, సిపిఎం సీనియర్ నాయకులు గొరిశెట్టి నాగేశ్వరావులు ఉన్నారు.

వెనిగండ్ల రాము పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - గుడివాడ : ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పుట్టినరోజు వేడుకలు సోమవారం గుడివాడ పట్టణంలోని పలు ప్రాంతాలలో నిర్వహించారు. తొలుత స్థానిక ఏలూరురోడ్డులోని వెనిగండ్ల కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే రాము పుట్టినరోజు వేడుకల్లో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, స్టేడియం కమిటీ ఉపాధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, విశ్వభారతి సంస్థల చైర్మన్ పొట్లూరి శ్రీమన్నారాయణ, టిడిపి నాయకులు అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జి)లు పాల్గొని రాముకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జనసేన నాయకులు బూరగడ్డ శ్రీకాంత్, సందు పవన్, తెలుగు యువత నాయకులు నిమ్మగడ్డ సాయి, కడియాల గణేష్, పంచకర్ల మహేష్ ల ఆధ్వర్యంలో వెనిగండ్ల పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

కొండలమ్మ ప్రసాదం అందజేత

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని కొండలమ్మ అమ్మవారి చిత్ర పటంతో పాటు ప్రసాదాలను ఆలయ చైర్మన్ ఈడే వెంకట విష్ణు మోహన్‌రావు, ఈఓ ఆకుల కొండలరావు సోమవారం అందించారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు పలువురు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఉయ్యూరు మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-ఉయ్యూరు : ప్రైవేటీకరణ పేరుతో విద్యా వ్యవస్థలను కూడా భ్రష్టు పట్టించే విధాన ంతో17 వైద్య కళాశాలలను ప్రైవేటు పరం చేసే విధంగా నేటి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తుందని పిపిపి విధానం వెనక్కి తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్ సమరం అన్నారు. సోమవారం ఉయ్యూరు లోని శ్రామిక భవనంలో ఏర్పాటుచేసిన ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద మధ్యతరగతి విద్యార్థులకు అందించే ప్రభుత్వ ఉచిత విద్యను కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టే ఉత్తర్వులు ఇచ్చి బడా విద్యాసంస్థలకు మేలు చేకూర్చే ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ పీజీ కోర్సులకు రావాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ నేటి వరకు జమ కాలేదని సామాన్య పేద మధ్య తరగతి విద్యా ర్థులు తల్లిదండ్రులు ఫీజు కట్టలేని స్థితిలో అవస్థలు పడుతున్నారని అన్నారు. వెంటనే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు , చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. నూతన మండల కమిటీ అధ్యక్ష కార్య దర్శులుగా అభిరామ్, హరికృష్ణ ఉపాధ్యక్షులుగా సిద్ధు, వెంకట సాయి, మల్లేశ్వ రరావు, శంకర్ సహాయ కార్యదర్శులుగా ఆకాష్, తులసీ నాథ్, సతీష్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ప్రేమ్ కుమార్ పూర్వపు కార్యదర్శి పవన్ కుమార్ పాల్గొన్నారు.

రుసుల్ కార్బన్ ఉత్పత్తుల ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : : సూక్ష్మ, చిన్న , మధ్య తరహా సంస్థలు అల్యూమినియం పరిశ్రమకు వెన్నెముకగా నిలుసున్నాయని రుసుల్ కంపెనీ సంస్థ ప్రతినిధి జె .నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంఎస్ ఎంఈ. ద్వారా ఒక మిలియన్ ఉద్యోగాలను అందిస్తున్నాయని, తయారీ ఎగుమతి వద్ధికి గణనీ యంగా దోహదపడుతున్నాయని తెలిపారు. అతిపెద్ద అల్యూ మిని యం ఉత్పత్తిదారులలో ఒకటైన రుసల్, అధిక-నాణ్యత, పోటీ ధర కలిగిన ప్రాథమిక లోహాన్ని అందించడం ద్వారా ఎం . ఎస్. ఎం.ఈ. కి కృషి చేస్తుందని అన్నారు. రుసల్ యొక్క లోహ ఉత్పత్తిలో ఉపయోగించే విద్యుత్‌లో 99 శాతానికి పైగా పునరుత్పాదక వనరుల నుండి వస్తుందన్నారు. తక్కువ-కార్బన్ ముడి పదార్థాలను యాక్సెస్ చేయడం ద్వారా, భారతీయ ఎంఎస్ఎం ఈ వారి పోటీతత్వాన్ని మెరుగుపరచడానికి దోహదపడుతుందన్నారు.

బెట్టింగ్ భూతానికి జీవితాలు బలి

ప్రజాశక్తి-మైలవరం: బెట్టింగ్... బెట్టింగ్ ఇప్పుడు ఎక్కడ చూసినా ఇదే మాట వినిపిస్తుంది. పట్టణాల నుండి పల్లెల వరకు చిన్న పెద్దా అనే తేడా లేకుండా చేతిలో ఫోను పట్టుకొని బెట్టింగులకు పాల్పడుతున్నారు. కరోనా వైరస్‌ను మించి భయంకరంగా ప్రబలుతున్న ఈ విష సంస్కృతి పట్టణాల నుంచి ఇప్పుడు మారుమూల గ్రామాలకు సైతం పాకింది. మైలవరం మండలం మురుసుమల్లి గ్రామపంచాయతీలోని ములకలపెంట గ్రామానికి చెందిన కడియం పుల్లారావు చెడు వ్యసనాలకు బానిసై అప్పులు చేశాడు. అప్పులు తీర్చేందుకు ఉన్న పొలం అమ్మాలంటూ తండ్రి శ్రీనివాసరావుకు చెప్పాడు. తండ్రి అంగీకరించకపోవడంతో ఈ ఏడాది ఫిబ్రవరి 8వ తేదీన తండ్రిని కర్రతో దాడి చేసి పొలంలోనే చంపాడు. మూడు నెలల క్రితం మైలవరంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఓ విద్యార్థి ఆన్లైన్ బెట్టింగులకు పాల్పడి అప్పులు చేసి వాటిని తీర్చలేక, తల్లిదండ్రులకు చెప్పలేక తను ఉంటున్న రూములో ఫ్యానుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుని కన్న వారికి కడుపుకోత మిగిల్చాడు. మైలవరం మండలం పుల్లూరు పంచాయతీలో పనిచేస్తున్న ఓ ప్రభుత్వ ఉద్యోగి బెట్టింగులకు అలవాటు పడి అప్పులు చేశాడు. అప్పులు తీర్చలేక గత నెలలో పించన్ సొమ్ము రూ.2 లక్షలకు పైగానే స్వాహా చేశాడు. ఇలా బెట్టింగ్‌ల

మాయలో పడి అప్పుల పాలై వాటిని తీర్చలేక తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు.

తొందరపాటు నిర్ణయాలతో అనర్థాలు

పజ్జూరి వెంకట సాంబశివరావు, మైలవరం, న్యాయవాది

నేటి ఆధునిక కాలంలో యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి. తొందరపాటు నిర్ణయాలు జీవితాలను నాశనం చేస్తాయి. సినిమాలు, ఫోన్లో ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కేసుల్లో ఇరుక్కుంటే బయటపడటం చాలా కష్టం. జీవితం నాశనం అవుతుంది. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ఎలా చదువుతున్నారు ఎలా ఉంటున్నారో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలి.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

దాడి చంద్రశేఖర్, సిఐ, మైలవరం సర్కిల్

చెడు వ్యసనాలకు, దూరంగా ఉండాలి. వీటివల్ల జీవితం చిత్తవుతుంది. విలువైన సమయాన్ని కోల్పోతాము. భవిష్యత్తులో అనుకున్న లక్ష్యాలను సాధించలేము. మానసిక సమస్యలు తలెత్తి విచక్షణ కోల్పోయి బాధ్యతారాహిత్యంగా ప్రవర్తిస్తారు. బెట్టింగులకు, వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎప్పటికప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉన్నాము. యువత మంచిమార్గంలో పయనిస్తూ భావి భారత పౌరులుగా ఎదగాలి. సత్ప్రవర్తన కలిగి ఉండాలి.

బాక్సింగ్‌లో కెబిఎన్‌కు పతకాలు

ప్రజాశక్తి-విజయవాడ సిటీ: ఆంధ్ర లయోలా కళాశాలలో గత నెల 27వ తేదీన జరిగిన కృష్ణా విశ్వవిద్యాలయ అంతర్ కళాశాలల బాక్సింగ్ పోటీల్లో తమ విద్యార్థులు పురుషులు, మహిళలు రెండు విభాగాల్లోను స్వర్ణ పతకాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కష్ణవేణి చెప్పారు. ఆయా విభాగాల్లో ఎ.చరణ్, పి.యశ్వంత్, పి.శ్రీ వైష్ణవ కష్ణవంశీ, వి.రక్షిత, దీపాంజలి, మైనా బంగారు పతకాలు సాధించారన్నారు. త్వరలో పంజాబ్ లోని లవ్లీ ప్రొఫెషనల్ యూనివర్సిటీ లో జరుగబోయే అఖిల భారత విశ్వవిద్యాలయాల స్త్రీల బాక్సింగ్ పోటీల్లో కష్ణా విశ్వవిద్యాలయ ప్రతినిధులుగా తమ విద్యార్థులు వి.రక్షిత, దీపాంజలి, మైనాబీ పంజాబ్ లోని కురుక్షేత్ర యూనివర్శిటీలో జరుగబోయే అఖిల భారత విశ్వవిద్యాలయాల పురుషుల బాక్సింగ్ పోటీల్లో కష్ణా యూనివర్శిటీ ప్రతినిధిగా పి.యశ్వంత్ పాల్గొంటాడని చెప్పారు. సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ తమ విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణ ఇచ్చిన వ్యాయామ విభాగాధిపతి డి.హేమచంద్రరావును అభినందించారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు, బాక్సింగ్ కోచ్ ప్రవీణ్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

స్విమ్మింగ్ శిక్షణ ప్రారంభం

ప్రజాశకి-జగ్గయ్యపేట: పట్టణంలోని మున్సిపల్ స్విమ్మింగ్ పూల్‌లో శిక్షణా తరగతులను సోమవారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాఘవేంద్ర

మాట్లాడుతూ ఈత నేర్చుకుంటే పిల్లలు నీటి ప్రమాదం నుండి రక్షించుకోవచ్చని, పోటీలలో పాల్గొని ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచుకోవచ్చని తెలిపారు. స్విమ్మింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మందడపు శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి రోజూ ఈత సాధన చేయటం వల్ల దీర్ఘకాలిక రక్తపోటు, మధుమేహం, జాయింట్ పెయిన్స్ నుండి ఉపశమనం పొందవచ్చని చెప్పారు. ఉదయం 6 నుంచి 10 గంటల వరకు సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు, మహిళలకు ఉదయం 9 నుంచి 9:45 గంటల వరకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 7036162636 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ కోటేశ్వరరావు, ఒకటో వార్డు కౌన్సిలర్ సామినేని మనోహర్ పాల్గొన్నారు.

3న ఎన్‌జిఒ నగర శాఖ సమావేశం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: ఎపి ఎన్జిజీఓ నగర యూనిట్ సర్వసభ్య సమావేశం ఈ నెల 3వ తేదీ బుధవారం విజయవాడ గాంధీనగర్‌లోని ఎన్‌జిఓ హోమ్‌లో నిర్వహించనున్నట్లు నగర శాఖ అధ్యక్షులు సివిఆర్ ప్రసాద్ ప్రకటనలో తెలిపారు. రెండు వేల మందికి పైగా సభ్యులు ఉన్న నగర శాఖకు త్వరలో ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి జగ్గయ్యపేట: జాతీయ రహదారి అధికారులతో కలిసి జగ్గయ్యపేట సర్కిల్ పరిధిలోని జాతీయ రహదారి వెంబడి ఉన్న అన్ని

కూడళ్లు, జంక్షన్లు మరియు బై-లేన్లను రూరల్ డిసిపి లక్ష్మీనారాయణ సోమవారం సందర్శించారు. తనిఖీ సమయంలో క్రాష్ గోడలపై రేడియం స్టిక్కర్లను అమర్చడం, బై-లేన్ల వద్ద స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేయడం, జంక్షన్ల వద్ద తగినంత వెలుతురును అందించడం, వాహన వేగాన్ని తగ్గించడానికి రంబుల్ స్ట్రిప్‌లను ఏర్పాటు చేయడం, బ్లాక్‌స్పాట్‌ల వద్ద బ్లింకర్లను ఏర్పాటు చేయడం మరియు రోడ్డు ప్రమాదాలను నివారించడానికి మలుపుల వద్ద డైరెక్షనల్ బోర్డులను ఏర్పాటు చేయడం వంటి అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచనలు చేశారు.

సమస్యలు పరిష్కరించాలని సిపిఎం వినతి

కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నందిగామ: సిపిఎం నందిగామ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నందిగామ మున్సిపల్ కమిషనర్ లోవరాజుకు పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నందిగామ కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ పట్టణంలో 18వ వార్డులో క్వారీ గుంతలో 15 కుటుంబాలు నివాసం వుంటున్నారని, వర్షాల వల్ల ఇళ్ల మధ్యలోకి నీరు చేరుతుందని తెలిపారు. జిడిఎంఎం కాలేజీ దగ్గర చప్టా కుంగిపోయిందని, కొద్దిపాటి వర్షానికి కూడా రాకపోకలు నిలిచిపోతున్నాయని తెలిపారు. తుఫాను వల్ల రామన్నపేట రోడ్లన్నీ గుంతలమయం అయ్యాయని తెలిపారు. పట్టణంలో ప్రతిరోజు మంచినీరు అందించాలని, వీధిలైట్లు బాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఖాసీం, జి.గోపినాయక్, బి.లాజర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'సైబర్ సురక్షా'పై అవగాహన

ప్రజాశక్తి-విజయవాడ

సైబర్ క్రైమ్ డిసిపి కృష్ణ ప్రసన్న సైబర్ క్రైమ్ ఇన్స్పెక్టర్ దుర్గా ప్రసాద్ , ఎస్.ఐ.లోవరాజు ఆధ్వర్యంలో సైబర్ సురక్షా కార్యక్రమంలో భాగంగా సోమవారం దుర్గాపురం వాకర్స్ క్లబ్‌లో వాకర్స్, వద్ధులకు , మహిళలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సైబర్ నేరాలు వివిధ రూపాలలో జరుగుతున్నాయని, పోలీసు పరంగా ఎన్ని చర్యలు తీసుకుంటున్నా, నేరగాళ్లు కొత్త కొత్త ఎత్తులు వేస్తున్నారని పేర్కొన్నారు. సైబర్ క్రైం పెను సవాల్ గా మారిందన్నారు. దీనిపై ఉక్కుపాదం మోపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళితేనే. అటువంటి క్రైం ను నిరోధించే అవకాశం ఉంటుందన్నారు. డిజిటల్ అరెస్ట్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. చట్టంలో డిజిటల్ అరెస్ట్ లేనే లేదని, వీడియో కాల్ చేసి మీరు, లేదా మీ కుటుంబ సభ్యులను అరెస్టు చేస్తున్నట్టు బెదిరించినప్పుడు భయపడ వద్దన్నారు. సీబీఐ, పోలీసు, కస్టమ్, ఈడీలు వీడియో కాల్లో అరెస్టు చేయరని పేర్కొన్నారు. బాధితులు వెంటనే సంప్రదిస్తే ఇటువంటి మోసాలను అరికట్టవచ్చని పేర్కొన్నారు. ఒకవేళ నగదు బదిలీ చేస్తే.. 24గంటల్లోపు సమీప పోలీసులకు కానీ, సైబర్ సెల్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని సూచించారు. డిజిటల్ అరెస్టుపై మీ కుటుంబ సభ్యులతో పాటు ఇరుగుపొరుగు వారిని అప్రమత్తం చేయాలని కోరారు. సైబర్ నెరాలపై అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు.

ప్రజల నుంచి వినతులు స్వీకరణ

ప్రజాశక్తి-విజయవాడ: ప్రజలు తీసుకొచ్చిన ఫిర్యాదులకు పరిష్కారం చూపే విధంగా అధికారుల కృషి ఉండాలని నగర కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంతో పాటు మూడు సర్కిల్స్ జోనల్ కార్యాలయాల్లో సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం జరిగింది. నగర పరిధిలోని ఆయా ప్రాంతాల నుంచి ప్రజలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను వినతిపత్రాలరూపంలో ప్రధాన కార్యలయంలో జరిగిన కార్యక్రమంలో నగర కమిషనర్ దృష్టికి తీసుకొచ్చారు. జోనల్ కార్యాలయాల్లో జరిగే ప్రజా ఫిర్యాదులను పరిష్కార వేదికను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షిస్తూ మూడు కార్యాలయాల అధికారులతో గతవారం జరిగిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో పరిష్కరించిన దరఖాస్తులపై కమిషనర్ సమీక్షించారు. దీనిపై కమిషనర్ మాట్లాడుతూ...సమస్యలు పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని కోరారు. ప్రతి వినతిపత్రాన్ని పరిశీలించి, తద్వారా వాటిని పరిష్కరించడానికి సమయాన్ని కేటాయించాలని కోరారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 24 ఫిర్యాదులను అధికారులు స్వీకరించారు.

ఎన్‌టిఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. డిసిపి ప్రసాద్, ఏడిసిపి ఎం.రాజారావు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రెసెల్ సిస్టం) కార్యక్రమాన్ని నిర్వహించి బాధితులు నుండి వివిధ సమస్యలకు సంబంధించి మొత్తం 79 ఫిర్యాదులను స్వీకరించారు. భాదితులతో మాట్లాడటంతో పాటుగా, దివ్యాంగులు, వృద్ధుల వద్దకు నేరుగా వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఫోన్ ద్వారా సంబంధిత పోలీస్ స్టేషన్ ఎస్.హెచ్.ఓ లతో మాట్లాడి సత్వరమే చర్యలు తీసుకోవాలని డిసిపి ఆదేశించారు.

ఎన్‌టిఆర్ భరోసాతో పేదలకు చేయూత : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ, సిటీ

పేదలు సమాజంలో గౌరవప్రదంగా జీవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నెలా 1న ఠంచనుగా పింఛన్లు అందిస్తోందని.. ఎన్‌టీఆర్ భరోసా పథకంతో పేదల జీవితాలకు చేయూత లభిస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. పేదలకు సేవలో.. ఎన్‌టీఆర్ భరోసా

కింద సోమవారం విజయవాడ, గులాబీతోటలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ పాల్గొన్నారు. లబ్ధిదారులకు ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా జరుగుతున్న పెన్షన్ల పంపిణీ తీరుతెన్నులను పరిశీలించారు. లబ్ధిదారులతో ముచ్చటించి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో 2,28,968 మంది పెన్షనర్లకు రూ. 98.91 కోట్లు మేర పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. ప్రతి పథకంలోనూ పారదర్శకతకు పెద్దపీట వేస్తూ సుపరిపాలనతో పేదల జీవన ప్రమాణాలను పెంచేందుకు ప్రభుత్వం కషిచేస్తోందని.. ఈ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ అన్నారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారావు, వార్డు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. నగర కమిషనర్ ధ్యానచంద్ర సోమవారం

నగరంలో పెన్షన్లను పంపిణీ చేశారు. సోమవారం పెజ్జోని పేట, సి కె రెడ్డి రోడ్డు, పరిసర ప్రాంతాలను పర్యటించిన కమిషనర్ పెన్షన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆయా ప్రాంతాల్లోని పెన్షన్ దారుల ఆధార్ కార్డు పరిశీలించి, ఫేస్ రికగ్నిషన్ సిస్టం (ఎఫ్‌ఆర్‌ఎస్) ద్వారా చెక్ చేసి పెన్షన్ డబ్బులు అందించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రమ్య కీర్తన, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సి డి ఓ శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి

మంగళవారం 2 డిసెంబర్ 2025

ఎయిడ్స్ నివారణపై అవగాహనా ర్యాలీలు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఎయిడ్స్‌పై సామాజిక అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి. యుగంధర్ అన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన అవగాహన ర్యాలీని డిఎంహెచ్‌ఓ పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్‌ఐవి పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా లెప్రోసీ, ఎయిడ్స్, టీబీ అధికారి డాక్టర్ అంబటి వెంకట్రావు మాట్లాడుతూ హెచ్‌ఐవితో జీవిస్తున్న వారు యాంటీ రిట్రోవైరల్ మందులు క్రమం తప్పకుండా వాడితే ఆయుష్షు పెరుగుతుందన్నారు. అనంతరం డిఎంహెచ్‌ఓ కార్యాలయం కూడలిలో మానవహారం నిర్వహించారు. విద్యార్థులు నత్య రూపకల్పన, కళాజాత బృందం నాటక రూపంలో హెచ్‌ఐవిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ సెక్రటరీ కె. రామకష్ణయ్య, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ సాల్మన్ రాజ్, దిశ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ మధుసూదనరావు, ఎస్టీడీ విభాగాధిపతి డాక్టర్ శ్రీనివాసరావు, ఏఆర్టీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీరామ్, నర్సింగ్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్, ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీని వివిఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ ప్రిన్సిపాల్ డా. ఏ. లక్ష్మణరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు హెచ్ఐవీ / ఎయిడ్స్ నివారణ, వ్యాధి సంక్రమణ మార్గాలు, సురక్షిత జీవనశైలి, అలాగే ఎయిడ్స్ బాధితుల పట్ల కరుణ, గౌరవ భావనలు కలిగి ఉండాలనే సందేశాలతో ప్లకార్డులు, బ్యానర్లు ప్రదర్శించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, వి.ఎల్ వినోద్ కుమార్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ వి ఎల్ వినోద్ కుమార్‌తో పాటు డాక్టర్ టి బాలకష్ణ, ఎస్.కె నాగుల్ మీరావలి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ ఎయిడ్స్ వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. కళాశాల రెడ్ రిబ్బన్ క్లబ్, జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఎయిడ్స్‌పై అవగాహన కలిగే విధంగా విద్యార్థులకు పోస్టర్ ప్రజెంటేషన్, వక్తత్వం, రంగోలి, రీల్స్ పై పోటీలు నిర్వహించారు. అదేవిధంగా రెడ్ రిబ్బన్ ఆకృతులు విద్యార్థులు మానవహారాన్ని ప్రదర్శించారు. జాతీయ సేవా పథకం ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఏ. వీర కుమారి, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా కెయూలో సోమవారం ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భముగా ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాధి కాదని, తగు జాగ్రత్తలు తీసుకుంటే ఎంటువంటి ప్రాణహాని ఉండదన్నారు. ఎన్ఈపి సారధి నోడల్ అధికారిని డా. సుశీల, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా. సల్మా, డా. రవి, డా. శేషారెడ్డి, డా. శాంతికపా, ఫార్మసీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు :** ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ఉప్పులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎయిడ్స్ పై అవగాహనా ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి డా.అంజు, ఎంపిహెచ్ఇఒ కృష్ణారావు, పిహెచ్ఎన్ రాజమణి, హెల్త్ సూపర్ వైజర్ శారమ్మ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** ఉయ్యూరు స్థానిక ఆడుసుమిల్లి గోపాల కృష్ణయ్య, చెరకు రైతుల సిద్ధార్థ కళాశాలలో ఎయిడ్స్‌పై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ పి. మురళి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఉయ్యూరు ప్రభుత్వ వైద్యశాల చైర్మన్ మండవ జయదేవ్,కళాశాల ప్రిన్సిపాల్ ఎం. శివనాథ్, పత్యేక అధికారి కె. సత్యనారాయణ, జూనియర్ కళాశాల డైరెక్టర్ జి.జె.పి. వినయ్ కుమార్, ఎన్.ఎస్.ఎస్ కన్వీనర్ కె. శేఖర్ బాబు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.

బందరు కలెక్టరేట్‌లో ర్యాలీ ప్రారంభిస్తున్న డిఎంహెచ్‌ఒ

గుడ్లవల్లేరులో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పింఛన్లు అందిస్తున్న మంత్రి కొల్లు

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కష్ణా) : పేదలకు ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా పెన్షన్ల పంపిణీని కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ఈ మేరకు మచిలీపట్నంలోని 16వ డివిజన్‌లో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ రావు, డీసీఎంఎస్ ఛైర్మన్ బండి రామకృష్ణలతో కలిసి సోమవారం పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేశారు. అదేవిధంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద గహ నిర్మాణానికి మంజూరైన నిధుల చెక్కులను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మచిలీపట్నంలో సుమారు 30 వేల మందికి ఒకటో తేదీ తెల్లవారు జామునే పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ , గొర్రెపాటి గోపీ చంద్ , పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లోగిశెట్టి వెంకట స్వామి పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** పంచాయతీ పరిధిలోని లంకమ్మ మాన్యంలో పింఛన్లను ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ పంపిణీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో మంచానికి పరిమితమైన దివ్యాంగ, నిరుపేదలు పసుపులేటి మురళీకృష్ణ, గంగు సీతారామయ్య లకు పింఛన్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో తోట శ్రీనివాసరావు, వార్డు సభ్యుడు అడపా వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరామ ప్రసాద్ గౌడ్ ఆధ్వర్యంలో యనమలకు దురులో స్థానిక సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి పెన్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ తాడిశెట్టి వీరాస్వామి, జన్ను నాగరాజు, చిరావూరి శేషు, భూక్యా రాజరామాను, యువరాజు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ :** మచిలీపట్నం మండలం కానూరు గ్రామాలలో జరిగిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కృష్ణాజిల్లా తెలుగు రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ లబ్ధిదారులకు పెన్షన్‌ను స్వయంగా అందజేశారు. కానూరు గ్రామంలో సుమారు 21 లక్షల రూపాయలు పింఛన్ల రూపంలో అందచేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ శ్రీహరి, బొమ్మిడి ఏడుకొండలు, పీత రాము, మోపిదేవి కష్ణ, కొక్కిలిగడ్డ ప్రభుదాస్ పాల్గొన్నారు.

మోపిదేవిలో ఆక్రమణల తొలగింపునకు చర్యలు

ప్రజాశక్తి-మోపిదేవి : ప్రముఖ పుణ్యక్షేత్రంగా ఉన్న మోపిదేవి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానం వద్ద, మోపిదేవి సెంటర్ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యతో నిత్యం ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా రోడ్డు పక్కన ఉన్న ఆక్రమణలను తొలగించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. దీనిలో భాగంగా నియోజవర్గ స్పెషల్ ఆఫీసర్ పెనుమూడి సాయిబాబు ఆధ్వర్యంలో తాసిల్దార్ హరినాథ్ ఈఓఆర్డి సుందరి గ్రామపంచాయతీ ఇన్చార్జి ఈవో రామకోటేశ్వరావు సోమవారం మోపిదేవి సెంటర్ ప్రాంతంలో ఆక్రమాలను గుర్తించారు. చల్లపల్లి వైపు రోడ్డుకి రెండు వైపులా ఉన్న ఆక్రమణలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఆదివారం, మంగళవారం రోజుల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో ఆర్టీసీ బస్సులు సైతం మోపిదేవి బైపాస్ రోడ్ వెంబడి దారి మళ్లించడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. భక్తులు ఆలయం వద్దకు వచ్చేలా ఆర్టీసీ బస్సులు వచ్చేటట్లు ఆక్రమణ తొలగించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. దీంతో అధికారులు ఆక్రమ తొలగింపు చర్యలు చేపట్టారు.

సమస్యలు వింటున్న ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు

'మీకోసం'లో 35 ఫిర్యాదులు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ప్రజల సమస్య ఏదైనా చట్ట పరిధిలో విచారణ చేసి పూర్తి పరిష్కారం అందిస్తామని జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు తెలిపారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని ప్రజలనుండి పిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ మీకోసం కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదులను చట్ట పరిధిలో విచారణ చేసి పరిష్కరిస్తామన్నారు. కాబట్టి జిల్లాలోని ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్య ఏదైనా ధైర్యంగా నేరుగా వారి దగ్గరలోనే పోలీస్టేషన్ పిర్యాదు చేయాలన్నారు. మొత్తం 35 ఫిర్యాదులు అందినట్లు జిల్లా ఎస్పీ కార్యాలయ అధికారులు తెలిపారు.

రైతులకు టార్పాలిన్ పట్టాలు పంపిణీ

ప్రజాశక్తి పెడన : పెడన మండలంలోని బల్లిపర్రు గ్రామంలో రైతులు కోతకోసిన ధాన్యాన్ని కప్పుకోవటానికి టార్పాలిన్ పట్టాలను పెడన తాసిల్దార్ అనిల్, మండల వ్యవసాయ అధికారిని ఎస్ జెన్నీ లు సోమవారం రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ అనిల్ మాట్లా డుతూ దిత్వా తుఫాన్ ప్రభావం తో కురుస్తున్న వర్షాలు వల్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితి లో రైతులు వరి కోతలు కోయరాదని వాయిదా వేయాలని కోరారు. ఇప్పటికే కోసిన ధాన్యాన్ని తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం పై టార్పాలిన్ పట్టాలు కప్పుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.**ప్రజాశక్తి- మోపిదేవి :** మోపిదేవి మండల పరిధిలోని రావివారిపాలెం

పిఎసిఎస్ వద్ద దిత్వా తుఫాను వలన ధాన్యం తడిసిపోకుండా రైతులకు సోమవారం పరదాలను నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు పంపిణీ చేశారు. టార్పాలిన్ పట్టాలను పిఎసిఎస్ అధ్యక్షులు పరుచూరి శ్రీనివాసరావు, మోపిదేవి తాసిల్దార్ హరినాథ్‌లతో కలసి సాయిబాబు రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారిని ఎఫ్సిబా రాణి, పిఎసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం

ప్రజాశక్తి - గుడివాడ : మానసిక వికలాంగులకు శ్రీకష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో భోజనాలు అందజేయడం అభినందనీయమని టిడిపి రూరల్ మండల అధ్యక్షుడు వాసే మురళీ అన్నారు. సోమవారం చౌదరిపేటలోని శిరీష రిహాబిలిటేషన్ మానసిక వికలాంగుల పునరావాస కేంద్రం సెంటర్లోని ప్రత్యేక అవసరతలు కలిగిన చిన్నారులకు రూరల్ మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ భోజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రూరల్ అధ్యక్షుడు కర్రే గిరి, నాయకులు కూరాకుల నాగరాజు, రేమల్లి రజినీకాంత్, పట్టే అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మార్చేందుకు బిజెపి కుట్ర

- ఎఐసిసి సెక్రెటరీ సంజయ్ దత్

ప్రజాశక్తి-అవనిగడ్డ : దేశంలో పేద బడుగు బలహీన వర్గాల ప్రయోజనాలు నెరవేర్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఏఐసీసీ సెక్రెటరీ సంజయ్ దత్ స్పష్టం చేశారు. సోమవారం అవనిగడ్డ ఎఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో సంఘటన్ శ్రీ జన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ అందే శ్రీరామ్ మూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా పార్టీ పరిశీలకులు సంజయ్ దత్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. దేశంలో ఎన్‌డిఏ ప్రభుత్వం, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెట్టుబడిదారీ వర్గాల కోసం, ధనవంతుల కోసం పనిచేస్తున్నాయన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు సమస్తాగత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. గత 11 సంవత్సరాల నుండి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం, గత రెండేళ్ల నుండి ఆంధ్ర రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఏ విధమైన పరిపాలన అందిస్తున్నదో ప్రజలు గమనించాలన్నారు. బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చే కుట్ర చేస్తుందని ఇందుకోసం కులాలను రెచ్చగొట్టే కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాష్, ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ .ఏ. కె. హర్షద్, మాజీ ఎమ్మెల్యే ఉన్నమట్ల. ఎలిజా, పామర్రు మాజీ ఎమ్మెల్యే డి వై దాస్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఓబిసి సెల్ చైర్మన్ సొంటి .నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సంజయ్‌దత్

బుద్ధప్రసాద్‌ను సత్కరించిన డిప్యూటీ ఎంపిడిఒలు

ప్రజాశక్తి-అవనిగడ్డ : నూతన డిప్యూటీ ఎంపీడీవోలు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాదును మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే కార్యాలయంలో బుద్ధ ప్రసాద్ను కలసి సత్కరించారు. చల్లపల్లి, అవనిగడ్డ డిప్యూటీ ఎంపీడీ వోలుగా పదోన్నతి పొంది నియమితులైన డిపిఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్లు ఎం .బాలాజీ, కె. పద్మావతి ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

రోహన్‌కు ఇంటర్నేషనల్ రేటింగ్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఇటీవల నగరంలో జరిగిన ఎకారెన్ ఇంటర్నేషనల్ రేటింగ్ టోర్నమెంట్‌లో ఎం.రోహన్ నాలుగు పాయింట్లు సాధించి ఇంటర్నేషనల్ రేటింగ్ 1512 సంపాదించాడని ఎస్ఆర్ఆర్ చెస్ కోచింగ్ అకాడమీ డైరెక్టర్ పి.రేణుక తెలిపారు. వివిధ దేశాలకు చెందిన క్రీడాకారులు ఈ టోర్నమెంట్‌లో పాల్గొన్నారని, ఎస్ఎస్ఎం స్కూల్లో ఎనిమిదవ తరగతి చదువుతున్న ఎం.రోహన్ అత్యంత ప్రతిభ కనబరచి 1512 రేటింగ్ సాధించాడని అన్నారు. రోహన్ ఎస్ఆర్ఆర్ చెస్ అకాడమీ కోచ్ ఫణికుమార్ వద్ద శిక్షణ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా చెస్ అకాడమీలో సోమవారం జరిగిన అభినందన కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ పి.రేణుక, పలువురు క్రీడాకారులు రోహన్‌ను అభినందించారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

ప్రజాశక్తి-తిరువూరు: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి కరాటే ఎంపికలలో తిరువూరు హర్షా కరాటే ఇనిస్టిట్యూట్ విద్యార్థి ఉత్తమమైన ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపికయ్యాడు. గత నెల 24, 25, 26 తేదీల్లో రాజమండ్రిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి కరాటే ఎంపికలో పాటిబండ్ల వరుణ్‌సాయి ప్రథమ స్థానం సాధించి గోల్డుమెడల్ కైవసం చేసుకున్నట్లు ఏపీ కరాటే చీఫ్, సీనియర్ కోచ్ మోతే నాగేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థిని ఇన్‌ఛార్జ్ డివైఈఓ, ఎంఇఓ శ్యామ్ సుందర్ అభినందించారు.

ధాన్యం తడవకుండా చూడాలి

ప్రజాశక్తి-తిరువూరు: మండలంలోని లక్ష్మీపురం, ఆంజనేయపురం గ్రామంలో రైతులు ఆరబోసిన ధాన్యాన్ని తిరువూరు మండల వ్యవసాయ అధికారిణి పి.పద్మ సోమవారం పరిశీలించారు. తేమ శాతం పరీక్షించి వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ధాన్యం కొనుగోలు కేంద్ర సిబ్బందికి సూచిం చారు. రైతులు కోసిన ధాన్యం తడవకుండా పట్టాలతో కప్పి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వాతావరణ ప్రతికూల పరిస్థితుల వల్ల జీపీఎస్ లేని వాహనాల ద్వారా కూడా రైతు ధాన్యం మిల్లుకు పంపించవచ్చుని, రైతు అంగీకా రంతో తేమ శాతం ఎక్కువ ఉన్న ధాన్యం కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నారని ఆమె రైతు లకు తెలిపారు. కబట్టి రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

పింఛన్లు పంపిణీ

ప్రజాశక్తి-మైలవరం: ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను సద్వినియోగం చేసుకోవాలని మైలవరం నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు లంక లితీష్ అన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను మైలవరంలో సోమవారం ఇంటింటికి తిరిగి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయుడు పని చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ చారుగండ్ల ప్రసాద్, మండల కార్యదర్శి ధూర్వాల కృష్ణ, జల్లి కృష్ణ, వేముల అంకరాజు, తిరుపతిరావు, గోవిందరాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గాదె సుబ్బారెడ్డికి కళా నివాళి

ప్రజాశక్తి-విజయవాడ : ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్బారెడ్డి ప్రథమ వర్ధంతి నగరంలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో జరిగింది. ఈ సందర్భంగా 'గాదె సుబ్బారెడ్డి – కళానివాళి – ఆట పాట మాట' కార్యక్రమం ఆద్యంతం ఉత్తేజపూరితంగా సాగింది. ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన జరిగిన ఈ కార్యక్రమంలో నటుడిగా, దర్శకుడిగా, రచయితగా, మంచి- ఆర్గనైజర్‌గా పిఎన్ఎంకు సుబ్బారెడ్డి చేసిన బహుముఖ సేవలను నాయకులు ప్రస్తుతించారు. రాష్ట్రంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజానాట్యమండలి దళాలు ఉద్యమ స్ఫూర్తితో ప్రదర్శించిన కళారూపాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. 32 రకాల కళారూపాలతో.. చిన్నారుల నుంచి వద్ధుల వరకూ సుబ్బారెడ్డికి ఘనంగా నివాళులు అర్పించారు. దొంగ బాబాల భాగోతాన్ని గుట్టురట్టు చేస్తూ హాస్యనాటికను ఎంతో హాస్యపూరితంగా కర్నూల్ టీమ్ ప్రదర్శించింది. భగత్‌సింగ్ ఏకపాత్రాభినయాన్ని బికెఎన్ఎస్ ప్రసాద్ (విటిపిఎస్), అలాగే వడ్డమూడి నాగేశ్వరరావు రచన చేసిన "పల్లెలో పనివాడ" పాటకు కృష్ణాజిల్లా టీమ్ అద్భుతంగా నృత్యం చేసింది. ప్రజానాట్య మండలి కళాకారులు ఎంతో ఉత్తేజకరమైన పాటలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి.వి.రంగారెడ్డి, అప్పన్న, సీనియర్ గాయకులు ఎ.జగన్, హనీఫ్, తులసీరాణి, కృష్ణాజిల్లా అధ్యక్షులు కొండలు తదితరులు పాల్గొన్నారు.

రిటైనింగ్ వాల్ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: తూర్పు నియోజకవర్గ పరిధిలోని 15వ డివిజన్ రామలింగేశ్వర నగర్‌లోని రుద్రభూమి దగ్గర సుమారు కోటి నలభై లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన రిటైనింగ్ వాల్ ఎత్తు పెంచే నిర్మాణ పనులకు రాష్ట్ర హోమ్ శాఖా మంత్రి వంగలపూడి అనిత, తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామమోహన్ శంకుస్థాపన చేశారు. అనంతరం డివిజన్‌లోని అర్హులైన పించనుదారుల ఇంటికి వెళ్లి ఫించను నగదును స్వయంగా అందచేశారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెల నుంచి క్రమం తప్పకుండా మొదటి తేదినే లబ్ధిదారులందరిక పింఛన్లు అందచేస్తున్నామని తెలిపారు. ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ రామలింగేశ్వర నగర్‌లోని ఈ ప్రాంతంలో రిటైనింగ్ వాల్ లేకపోవడంతో కొన్ని ఇళ్లల్లోకి నీటి ప్రవాహం వచ్చి ఇబ్బందులు పడుతున్నారని, ఆ ఇబ్బంది లేకుండా ఇప్పుడు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో అమ్మిశెట్టి వాసు, విఎంసి ఇఇ సామ్రాజ్యం, సెంట్రల్ ఎసిపి దామోదర్, పటమట సిఐ పవన్ కిషోర్ పాల్గొన్నారు.

రిటైనింగ్ వాల్‌కు శంకుస్థాపన చేస్తున్న హోమ్ మంత్రి అనిత

ప్లాస్టిక్‌తో కేన్సర్ ముప్పు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: ప్లాస్టిక్ వాడకంతో కేన్సర్ ముప్పు పెరుగుతుందని పలు అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయని సీఫ్ మెడికల్ ఆఫీసర్, మాక్స్ విజన్ ఐ హాస్పిటల్ కంటి వైద్యులు డాక్టర్ రామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం క్లాత్ బ్లాగ్‌లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎకో ఫ్రెండ్లీ కాటన్ ప్రొడక్ట్స్ అధినేత కాసరనేని కృష్ణప్రసాద్, విజయవాడ క్లస్టర్ ఆపరేషన్ మేనేజర్ సాగర్, ఏపీ మార్కెటింగ్ ఇన్చార్జెస్ కోటి, భీమ కలపాల పాల్గొన్నారు.

ఎల్‌ఒసి అందజేత

ప్రజాశక్తి-విజయవాడ సిటీ

అనారోగ్య బాధితులకు మెరుగైన వైద్యం కోసం ఎల్‌ఓసీలను మాజీ కార్పొరేటర్ అబ్దుల్ ఖాదర్, కార్యాలయ కార్యదర్శి పత్తిపాటి శ్రీధర్, కూటమి నేత కునుకు రాజశేఖర్ అందజేశారు. సోమవారం ఎమ్మెల్యే సుజనా చొరవతో మంజూరైన ఎల్‌ఓసీలను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమం లో కూటమి నేతలు షేక్ కరిముల్లా, బొబ్బిలి లీలా కుమార్, అహ్మద్ అలీ, సుజనా మిత్రా కోఆర్డినేటర్ ప్రసన్న లక్ష్మి పాల్గొన్నారు.

గెలాక్సీ ట్యాబ్ ఎ11 ప్లస్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

సామ్‌సంగ్ గెలాక్సీ ట్యాబ్ ఎ11 ప్లస్‌ను విడుదల చేసినట్లు సంస్థ ప్రతినిధి ఎం.కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. వేగవంతమైన, అతి తక్కువ విద్యుత్ వినియోగంతో కూడిన పనితీరుతో ఎక్కువ మంది వినియోగదారులకు ప్రయోజనం చేకూర్చే కీలకమైన ఏఐ సామర్థ్యాలను పరిచయం చేస్తున్నట్లు తెలిపారు. గెలాక్సీ ట్యాబ్ ఎ11 ప్లస్ రూ.19,999కు అమెజాన్, సామ్‌సంగ్ డాట్ కాం, ఎంపిక చేసిన రిటైల్ స్టోర్లలో అందుబాటులో ఉందని తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.